Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

P.V.Narayana
(S) 0891-2515158
74519 19119
NEELAM & SON'S
Ayurvedic & Homoeo
Dondaparthy, Akkayyapalem Main Road,
Opp. R.K.Vegetable Bazar,
Visakhapatnam-530 016
Email: neelamsons1930@gmail.com
THE ART OF LIVING

RNI No.52722/90 సంపుటి : 35 సంచిక : 16 విశాఖపట్నం, 17 అక్టోబరు 2024 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## రాష్ట్ర ప్రగతి కోసమే కొత్త పాలసీలు : సీఎం



**అమరావతి, (విశాఖ సమాచారమ్):** ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. థింక్ గ్లోబల్లీ, యాక్ట్ గ్లోబల్లీ నినాదంతో ముందుకెళ్తున్నామన్నారు. ఏపీ కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత సీఎం మీడియాతో మాట్లాడారు. "ఒకేసారి ఆరు కొత్త పాలసీలు తీసుకొచ్చాం. ఎలక్ట్రానిక్స్, ఇండస్ట్రియల్, క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ఎనర్జీ పాలసీలు తీసుకొచ్చాం. పర్యాటక, ఐటీ, వర్చువల్ వర్కింగ్ పాలసీలు తీసుకువస్తాం. 'వన్ ఫ్యామిలీ- వన్ ఎంటర్ ప్రెన్యూర్' నినాదంతో వెళ్తున్నాం. ఉద్యోగం చేయడం కాదు.. ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి. కొత్త పాలసీలు రాష్ట్ర ప్రగతిని మారుస్తాయి. యువత భవిష్యత్తులో పెనుమార్పులు తెస్తాయి" అని సీఎం వివరించారు.

**రాష్ట్రంలో ఐదుజోన్లలో ఇన్నోవేషన్ హబ్‌లు..**

"అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేస్తాం. ఐదు జోన్లలో (విశాఖ, రాజమహేంద్రవరం, తిరుపతి, విజయవాడ లేదా గుంటూరు, అనంత పురం) ఐదు ఇన్నోవేషన్ రతన్ టాటా హబ్‌లు వస్తాయి. ఆధునిక టెక్నాలజీని ప్రజలకు మరింత చేరువ చేస్తాం. కొత్త పాలసీలతో ఏపీలో పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయి. నాలెడ్జ్ ఎకానమీకి ఏపీ ఇన్నోవేషన్ హబ్‌గా

(మిగతా 2లో)

## ప్రజా సమస్యలపై అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రజా సమస్యలపై చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ జె . సుభద్ర ఉమ్మడి విశాఖ జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ అధ్యక్షతన స్థాయీ సంఘ సమావేశాలు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం ఉదయం జరిగాయి. గ్రామీణాభివృద్ధి, జల వనరులు, గనులు, ప్రజా రవాణా, ప్రజా సంక్షేమ పనులు, ప్రణాళికలు, ఆర్థిక సాయం, వైద్య ఆరోగ్యం తదితర అంశాలపై చర్చ జరిగింది. సమావేశాల్లో భాగంగా వివిధ శాఖల అధికారులు ఆయా శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలను ముందుగా చదివి వినిపించారు. వాటిపై సభ్యులు పలు ప్రశ్నలు వేయగా ఆయా శాఖల అధికారులు బదులిచ్చారు. ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు, చేపట్టబోయే చర్యల గురించి వివరించారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ మాట్లాడుతూ గృహ నిర్మాణాలకు చెందిన బిల్లులు చెల్లించలేదని, ఇదివరకే దరఖాస్తు చేసుకున్నప్పటికీ కొత్త గృహాలు మంజూరుకాలేదని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. వాటిని మంజూరుచేసి లబ్ధిదారులకు అందజేయాలని ఛైర్ పర్సన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్టిఆర్ గృహ నిర్మాణ పథకం కింద మంజూరుచేసిన గృహ పథకాలు కొనసాగుతాయని, పెండింగ్లో ఉన్న గృహ లబ్ధిదారులకు బిల్లులు చెల్లించడం కూడా జరుగుతుందని అధికారులు ఛైర్ పర్సన్ కు వివరించారు. గ్రామ సభల్లో తీర్మానం చేసిన పనులపై ఆరా తీసిన ఆమె జెడ్పీటీసిలకు సమాచారం ఇవ్వాలని అన్నారు. దీనికి అధికారులు బదులిస్తూ ప్రతి గ్రామసభలో తీర్మానం చేసిన పనులు తప్పక మంజూరవుతాయని, అలాగే గ్రామ సర్పంచ్, ప్రజా ప్రతినిధులకు సమాచారం అందించడం జరుగుతుందని తెలిపారు. జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కొళాయి కార్యక్రమంపై దృష్టి సారించి త్వరితగతిన ఆ పనులు పూర్తి చేయాలని ఆమె గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులను ఆదేశించారు. అలాగే జల్ జీవన్ మిషన్ ద్వారా పెండింగ్ కనెక్షన్లు, కొన్ని ప్రాంతాల్లోని ఇతర సమస్యలపై మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ లేవనెత్తిన ప్రశ్నకు బదులిస్తూ, వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా ఆర్టీసీ వివిధ రూట్లలో నిలుపుదల చేసిన బస్సులను పునః ప్రారంభించాలని ఎమ్మెల్యే సభ దృష్టికి తీసుకువచ్చారు. వచ్చే జెడ్పీ సర్వ సభ్య సమావేశానికి పూర్తిచేసిన పనుల నివేదికతో హాజరుకావాలని పేర్కొన్నారు. జెడ్పీ సీఈవో పి.నారాయణమూర్తి మాట్లాడుతూ ప్రతి నెలా ఒకటో తేదీన దాదాపు 95%వరకు పింఛన్లు పంపిణీ జరుగుతోందని

(మిగతా 2లో)

## గోధుమ సహా 6 పంటలకు ఎంఎస్‌పి పెంపు



**ఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర క్యాబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా 'పీఎం అన్నదాత ఆయ్ సంరక్షణ్ అభియాన్‌కు రూ.35వేల కోట్లు ఇచ్చేందుకు ఆమోద ముద్ర వేసింది. రబీ పంట సీజన్‌కు సంబంధించి నాన్-యూరియా ఎరువులకు రూ.24,475 కోట్ల సబ్సిడీకి పచ్చజెండా ఊపింది. 2025-26 మార్కెటింగ్ సీజన్‌కు గాను రబీ పంటలకు కనీస మద్దతు ధరను పెంచింది. క్వింటాల్ గోధుమపై ఎంఎస్‌పీని తాజాగా రూ.150కు పెంచడంతో గతంలో రూ.2275గా ఉన్న కనీస మద్దతు ధర రూ.2425కి పెరిగినట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు.

ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రం శుభవార్త చెప్పింది. దీపావళి కానుకగా కరవు భత్యాన్ని

(మిగతా 2లో)

## కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్‌కు తప్పిన ప్రమాదం




కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్‌కు త్రుటిలో ప్రమాదం తప్పింది. ప్రతికూల వాతావరణం కారణంగా రాజీవ్ కుమార్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ అత్యవసరంగా ల్యాండ్ అయింది. ఉత్తరాఖండ్ అదనపు సీఈవోతో కలిసి ఆయన ఆ రాష్ట్రంలోని మున్సియారి ప్రాంతానికి వెళుతుండగా ఫిథోర్‌గఢ్ జిల్లాలో ఈ ఘటన జరిగింది. హెలికాప్టర్‌ను సురక్షితంగా ల్యాండింగ్ చేయడంతో అందులోని వారంతా సురక్షితంగా బయటపడినట్టు ఉత్తరాఖండ్ ప్రభుత్వం తెలిపింది.

వారు ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ఇక్కడి పర్వత ప్రాంతాల మీదుగా ప్రయాణిస్తున్న సమయంలో ప్రతికూల వాతావరణ

(మిగతా 2లో)

## బీజేపీపై అరవింద్ కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు



జైల్లో ఉన్నప్పుడు తనకు ఇన్సులిన్ ఇవ్వకుండా చంపేందుకు బీజేపీ కుట్ర పన్నిందని ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు చేశారు.

ఢిల్లీ మద్యం పాలసీ కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థలు కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేయడం తెలిసిందే. దీంతో ఆయన కొన్ని నెలల పాటు తీహార్ జైల్లో ఉన్నారు. ప్రస్తుతం ఆయన బెయిల్‌పై బయట ఉన్నారు.

తాజాగా, ఆయన మాట్లాడుతూ... తనకు మధుమేహం లెవల్స్ పెరిగాయని, దీంతో తాను రోజూ నాలుగు ఇన్సులిన్ ఇంజెక్షన్లు తీసుకుంటానని వెల్లడించారు. జైల్లో ఉన్న తాను ఇన్సులిన్ తీసుకోకపోతే కిడ్నీలు ఫెయిలై చనిపోయేలా వాళ్లు కుట్రలు పన్నారని బీజేపీని ఉద్దేశించి అన్నారు.

కానీ ఢిల్లీ ప్రజల ఆశీస్సులతో బయటకు వచ్చానన్నారు. గత పదేళ్ల కాలంలో ఎల్జీని అడ్డుపెట్టుకొని పలు అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకునే ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. కానీ వారి ప్రయత్నాలను తాము తిప్పికొట్టామన్నారు.

పంజాబ్‌లో తమ గెలుపు తర్వాత... ఢిల్లీలో తమను ఆపకపోతే దేశవ్యాప్తంగా ఆమ్ ఆద్మీ పార్టీ అధికారంలోకి వస్తుందని వారు భయపడుతున్నారన్నారు. తాను జైల్లో ఉండగా ఢిల్లీ అభివృద్ధి పనులను ఆపేశారని, తాను జైలు నుంచి విడుదలయ్యాక వాటిని తమ ప్రభుత్వం తిరిగి ప్రారంభించిందన్నారు.

## దూసుకొస్తున్న వాయుగుండం

### పలు జిల్లాలకు ఆకస్మిక వరద ముప్పు



అమరావతి: నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం 15 కి.మీ వేగంతో దూసుకొస్తోంది. దీని ప్రభావంతో ఇప్పటికే దక్షిణకోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. చెన్నైకి 280 కిలోమీటర్లు, పుదుచ్చేరికి 320 కిలోమీటర్లు.. నెల్లూరుకు 370 కిలోమీటర్ల దూరంలో వాయుగుండం కేంద్రీకృతమై ఉందని వాతావరణశాఖ తెలిపింది. పశ్చిమ వాయవ్య దిశగా 15 కిలోమీటర్ల వేగంతో కదులుతోందని ప్రకటించింది. దీని ప్రభావంతో దక్షిణకోస్తా, రాయలసీమలోని కొన్ని చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, వైఎస్ఆర్ జిల్లాల్లో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందని,

(మిగతా 2లో)

## అభివృద్ధి పనులకు గంటా శంకుస్థాపన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మండలంలో రూ.1.65 కోట్ల విలువైన ఉపాధి హామీ పథకం పనులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు బుధవారం శంకుస్థాపన చేశారు. గంభీరం పంచాయతీలో ఎస్.ఆర్.కాలేజీ నుంచి ఐ.ఐ.ఎం. వరకు రూ.30 లక్షలతో బీటీ రోడ్డు, శ్రీలక్ష్మి బ్రిక్ ఇండస్ట్రీ నుంచి ఎస్.ఆర్.కాలేజీ వరకూ రూ.40 లక్షలతో సీసీ రోడ్డు, వేములవలస సచివాలయం భవనం నుంచి ఐ.ఎం.ఎఫ్.ఎల్. లిక్కర్ డిపో వరకూ రూ.40 లక్షలతో సీసీ రోడ్డు, బోని నుంచి ఎల్.వి.పాలెం మీదుగా ఆనందపురం మండల కార్యాలయం వరకూ రూ.40 లక్షలతో సీసీ రోడ్డు, పైడితలమ్మ ఆలయం నుంచి తర్లువాడ వరకూ రూ.15 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. మూడో రోజు పల్లె పండుగలో భాగంగా ఈ పనులకు శంకుస్థాపనలు జరిపారు. కూటమి నాయకులు కోరాడ రాజబాబు, రామానాయుడు, గంభీరం సర్పంచ్ వి.ధనలక్ష్మి, ఉప సర్పంచ్ నవీన్, బమ్మిడి సూర్యనారాయణ, బంగారు నాయుడు, అప్పలరాజు, బి.ఆర్.బి.నాయుడు, తాట్రాజు అప్పారావు, చంద్రకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణాల పనులను మరింత వేగవంతం చేయాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఇళ్ల నిర్మాణాల పనుల్లో మరింత జోరు పెంచాలని, నిర్ణీత కాలంలోగా పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ గృహ నిర్మాణ శాఖ అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా సబ్బవరం మండలం గొల్లలపాలెం -2 లేఅవుట్లో చేపట్టిన ఇళ్ల నిర్మాణాలను బుధవారం ఆయన పరిశీలించారు. క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా లేఅవుట్ కు వెళ్లిన ఆయన అక్కడ నిర్మాణ పరిస్థితులను గమనించారు. పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. స్టేజ్ అప్డేషన్ పనులను రోజువారీ లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేయాలని, ప్రతి రోజూ నివేదికను పంపించాలని సూచించారు. రోజువారీ లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని పనులను పర్యవేక్షించాలని అధికారులకు చెప్పారు. తగినంత మంది సిబ్బందిని, కార్మికులను అందుబాటులో ఉంచుకోవాలని, పనుల్లో జాప్యం జరగకుండా చూసుకోవాలని గుత్తేదారులకు చెప్పారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్ణీత కాలంలో ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేసేందుకు అధికారులు కృషి చేయాలని, దానికి గుత్తేదారులు పూర్తిగా సహకరించాలని పేర్కొన్నారు. లేఅవుట్లో తాజా పరిస్థితులను, నిర్మాణాల వివరాలను గృహ నిర్మాణ శాఖ పీడీ ఆళ్ల శ్రీనివాసరావు, స్థానిక అధికారులు కలెక్టర్ కు వివరించారు.

## పల్లాడియం లోహం ను స్వాధీనం చేసుకుని నలుగురు నిందితులను అరెస్ట్ చేసిన పరవాడ పోలీసులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కోటి రూపాయలు విలువైన పల్లాడియమ్ లోహమును స్వాధీన పరుచుకుని నాలుగు రోజుల్లో నిందితులను పరవాడ పోలీసులు అరెస్టు చేశారు. కేసు వివరాల్లోకి వెళితే ఈనెల 12న ఫిర్యాదుదారుడు ఎస్. వరదరాజన్, డైరెక్టర్ టెక్నికల్ సపోర్ట్ మరియు యూనిట్ హెడ్ ఫార్మాసిటీ లో తాను పనిచేస్తున్న రవీంద్ర హీరేయస్ కంపెనీ, కార్బన్ ఉత్ప్రేరకాలపై సపోర్టు చేసే మెటల్ తయారీలో ఉందని, ఈ ఉత్ప్రేరకాలు అనేక ఫార్మా కంపెనీలు ఉపయోగించే పల్లాడియం అనే ఖరీదైన లోహంతో తయారు అవుతాయని, యూనిట్ యొక్క ప్రధాన వ్యాపారం తాజా ఉత్ప్రేరకాన్ని తయారు చేయడం మరియు వాడిన ఉత్ప్రేరకం (క్యాటలిస్ట్ ) యొక్క రీ-సైక్లింగ్. ఆ ప్రక్రియలో పల్లాడియం మెటల్‌ను డ్రైయర్‌లలో ఉంచి ఆరబెడతారు. అదేవిధంగా ఈనెల అక్టోబర్ 9న ప్రొడక్షన్ బ్లాక్‌లో ఉన్న డ్రైయర్‌లో రాత్రిపూట ఆరబెట్టడం కోసం 4.2 కిలోల పల్లాడియం ను సాయంత్రం 4 గంటల సమయంలో ఉంచారు దానికి తాళం కూడా వేశారు. ఆ రోజు కూడా ఎప్పటిలాగే ఉదయం 8 గంటలకు ప్లాంట్ పనిచేస్తూ సాయంత్రం 4 గంటల మూసి వేయబడింది. అయితే ఆమరుసటి రోజు ఉదయం 08:20 గంటల సమయంలో తాళం కప్ప లేకపోవడం, డ్రైయర్ తెరవబడి అందులో నుంచి పల్లాడియం మెటల్ ను దొంగతనం చేసినట్లుగా గుర్తించారు.

**దర్యాప్తు వివరాలు:**

జిల్లా ఎస్పీ ఎం.దీపిక సమర్ధవంతమైన మార్గదర్శకత్వంలో, అదనపు ఎస్పీ క్రైమ్స్ ఎల్.మోహన్ రావు, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కె.వి.సత్యనారాయణ పర్యవేక్షణలో, ఈనెల 15 సాయంత్రం 19:00 గంటలకు తానం శ్మశాన వాటిక వద్ద పై నలుగురు ముద్దాయిలను అరెస్ట్ చేసి వారు నుంచి ఈ కేసులో చోరీ అయిన మొత్తం

(మిగతా 2లో)

# విశాఖ సమాచారమ్

గురువారం 17-10-2024


## గాలి వర్షాన్ని ఆపలేదు

ఒకసారి పరమాచార్య స్వామివారు అడవిమార్గం గుండా శ్రీశైలం వెళ్తున్నారు. పరిచారకులని విష్ణుసహస్రం పారాయణం చేస్తూ నడవండని ఆజ్ఞాపించారు.

ఎంత నిదానంగా చేసినా అరగంటలో విష్ణుసహస్రం పారాయణ పూర్తవుతుంది.

కాని ఆ రోజు ఎందుకో పారాయణ చేస్తున్నవారిలో ఏకాగ్రత లేక తప్పులు దొర్లిన శ్లోకాలను మళ్ళా మళ్ళా చదువుతూ ఉండడం వల్ల ఎంతసేపటికీ పూర్తి కాలేదు.

తరువాత బస చేయవలసిన ప్రదేశం కూడా కనుచూపు మేరలో కనపడడం లేదు.

అప్పుడు మహాస్వామి వారు శిష్యులతో, "మీ విష్ణుసహస్రము పూర్తి అవ్వడం లేదు. మనం మకాం చేయవలసిన పల్లె కూడా రావడం లేదు" అని అన్నారు.

చాలాసేపటి తరువాత వారు చేరవలసిన ప్రాంతం చేరిపోయారు. స్వామివారు కొద్దిగా హాస్యం జోడిస్తూ, "మీరు చేసినది 'సహస్రం' కాదు. విష్ణువుకు 'లక్షార్చన' చేశారు" అని అన్నారు.

ఆరోజు రాత్రి శ్రీమఠం బస ఒక విష్ణువు ఆలయంలో ఏర్పాటు చేశారు. అక్కడి స్థానిక ప్రజలు కొంతమంది మహాస్వామి వారి రాకకోసం ఎదురుచూస్తున్నారు.

పరమాచార్య స్వామివారు తమ గ్రామదైవం అయిన కత్తవరాయన్ గుడికి విజయం చేయాలని వారి అభ్యర్ధన.

స్వామివారు చాలా అలసిపోయినప్పటికీ వారి అభ్యర్ధన మేరకు వాళ్ళని సంతోషపరచడానికి ఆ దేవాలయానికి వెళ్ళారు.

వారు ఆలయంలోకి అడుగుపెట్టిన వెంటనే, చిన్న తుంపరగా మొదలై ఒక గంటపాటు పెద్ద వర్షం పడింది. ఆ గ్రామప్రజల ఆనందానికి అవధులు లేవు.

సాధారణంగా ఎప్పుడైనా దట్టమైన మబ్బులు పడితే, ఎక్కడినుండో హఠాత్తుగా పెద్ద గాలి వీచి ఆ మబ్బులన్నీ చెరిగిపోతాయి. ఇది వాళ్ళకి సర్వసాధారణం. కాని పరమాచార్య స్వామివారు రావడంవల్లే గాలి వీచి మబ్బులు వీగిపోలేదని వారి అభిప్రాయం.

కాని స్వామివారు దీన్ని అంగీకరించలేదు.

ఆ గ్రామ ప్రజలతో, "నేను దేవాలయంలోకి అడుగు పెట్టగానే, కత్తవరాయన్(వాయుదేవుడు) గాలిని ఆపేసాడు. అందువల్లే వర్షం కురిసింది" అని ఆ ఘనతని గ్రామదైవానికి ఇచ్చారు.

అప్పుడు ఒక ముసలాయన "అవును అవును. మిమ్మల్ని చూసిన ఆనందాన్ని మా కత్తవరాయన్ ఇలా వర్షం రూపంలో కురిపించాడు" అని అన్నాడు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

మెటీరియల్స్ సరఫరా చేయుట

టెండరు నెం. 30247153, తేది. 04.10.2024

పని పేరు: 150 SQ.MM ఫీడర్ కేబుల్ సేకరణ: (A) 150 SQMM మందపు వాల్ల్ ఫ్లెక్స్, ఎలాస్ట్ కేబుల్ (ఎల్లో) CU, CONDతోటి, 1.8/3.0 KV, RDSO స్పెసిఫికేషన్ నెం. ELRS/SPEC/ELC/0019, REV-4 OF FEB 2018నకు ధృవీకరించినది. పరిమాణం: 1650 మీటర్లు (B) 150 SQMM మందపు వాల్ల్ ఫ్లెక్స్, ఎలాస్ట్ కేబుల్ (రెడ్) CU COND తోటి, 1.8/3.0 KV RDSO స్పెసిఫికేషన్ నెం. ELRS/SPEC/ELC/0019, REV-4 OF FEB-2018నకు ధృవీకరించినది. పరిమాణం: 1650 మీటర్లు, (C) 150 SQMM మందపు వాల్ల్ ఫ్లెక్స్, ఎలాస్ట్ కేబుల్ (బ్లూ) CU COND తోటి, 1.8/3.0 KV, RDSO స్పెసిఫికేషన్ నెం. ELRS/SPEC/ELC/0019నకు REV-4 OF FEB 2018నకు ధృవీకరించినది. పరిమాణం: 1650 మీటర్లు, ప్యాకింగ్ సూచనలు: డ్రాయింగ్/స్పెసిఫికేషన్ ప్రకారం ప్యాకింగ్ ఉండాలి. తనిఖీ చేయు వారు: TPI, పరిమాణం: 4950 మీటర్లు.

సూచన: మెటీరియల్ 90 రోజులులోగా సప్లయి చేయాలి.

టెండరు తెరచు తేదీ మరియు సమయం: 04.11.2024న 1500 గంటలు.

పూర్తి వివరములు లభించు వెబ్‌సైట్: www.ireps.gov.in

సీనియర్ డివిజనల్ మెటీరియల్స్ మేనేజర్, వాల్తేరు

PR-620/P/24-25





బుధవారం ఆంధ్ర యూనివర్సిటీలో Inter-collegiate Games and Sports University Team Selection 2024-25 కబడ్డీ (మెన్స్) పోటీలు నిర్వహించారు. ఇందులో ముఖ్యంగా ఏయూ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్. విజయ మోహన్, డాక్టర్. పల్లవి పలువురి పి.డిలు ఇందులో పాల్గొన్నారు.

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్)

# జిల్లా అభివృద్ధికి కృషి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ప్రజా ప్రతినిధుల సహకారంతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేసారు. అందుకు అనుగుణంగానే రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు నిధులు కేటాయిస్తోందని పేర్కొన్నారు. బుధవారం పాడేరు మండలం గొండెలి, ఇరడాపల్లి పంచాయతీ లాడాపుట్టు గ్రామాల్లో పర్యటించి పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో గ్రామ తీర్మానాల ద్వారా గుర్తించిన అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం నిజంగా పల్లెలలో పండుగ వాతావరణం కనిపిస్తోందని, ఈ కార్యక్రమానికి పల్లె పండుగ పేరు పెట్టడం మనందరికీ సంతోషకరమని తెలిపారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు కలెక్టర్ శ్రీకారం చుట్టారు. ఇరడాపల్లి పంచాయతీకి కావలసిన పనుల వివరాలు తెలుసుకొని వాటి మంజూరుకు చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హామీ ఇచ్చారు.

గొండెలి గ్రామంలో ఇ-క్రాప్ నమోదును పరిశీలించిన కలెక్టర్ ప్రతి రైతు ఇ- క్రాప్ నందు పంటను నమోదు చేయించుకోవాలని సూచించారు. తద్వారా రైతు ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోతే ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సంప్రదాయ పంటలపై ప్రత్యేక దృష్టి సారించాలని, మన జిల్లాలో అధిక శాతం పంటలు ఎరువులు లేకుండా పండిస్తున్నందున మంచి డిమాండ్ ఉందని, అదేవిధంగా అంతర్జాతీయంగా ఖ్యాతిగాంచిన అరకు కాఫీ, మిర్యాల పంటలను పండిస్తున్నారని తెలిపారు. రైతులు పంటను అధిక లాభాలకు అమ్ముకునే విధంగా మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలన్నారు.

ఈ కార్యక్రమాలలో జిల్లా వ్యవసాయాదికారి ఎస్ బి ఎస్ నంద్, పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, పలువురు మండల, గ్రామ స్థాయి ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# భవిత కేంద్రం ఆకస్మిక తనిఖీ

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** భవిత కేంద్రంలోని విద్యార్థులకు మానసిక వికాసం పెంపొందించేలా బోధన చెయ్యాలని జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణణ్ తెలిపారు. కసింకోటలో గల భవిత కేంద్రాన్ని జిల్లాకలెక్టరు విజయ క్రిష్ణణ్ బుధవారం ఆకశ్మికంగా తనిఖీ చేసారు. భవితా కేంద్రంలో దివ్యాంగులకు అందిస్తున్న సేవల గూర్చి అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మానసిక వికాసం కలిగేలా విద్యాబోధన అందించాలని తెలిపారు. భవిత కేంద్రంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులతో మాట్లాడి వారి యొక్క అభ్యసనా సామర్థ్యాలను పరిశిలించారు. భవిత కేంద్రాల్లో గల విద్యార్థుల వివరాలు, వారు ఏవిధమైన విద్యను అభ్యసిస్తున్నారు, ఫిజియోథెరపీ మరియు స్పీచ్ తెరపి సేవలు సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగ విద్యార్థులకు



అవసరమైన ఉపకరణాలు అందించాలని, వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తూ వారి ఆలోచనలు, శక్తిసామర్ధ్యాలు మెరుగుపడేలా తోడ్పడాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. పరవాడ ఎన్టిపిసి వారు అందిస్తున్న భోధనోపకరణ సామాగ్రిని కూడా త్వరలో జిల్లాలో ఉన్న అన్ని మండలాల భవిత కేంద్రాలకు అందించాలని జిల్లా సమగ్ర శిక్ష సహిత విద్య సమన్వయకర్త శకుంతలను జిల్లా కలెక్టరు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజినల్ అధికారి షేక్ ఆయిషా, విద్యాశాఖ సహాయ సంచాలకులు జి. రామ జ్యోతి, కసింకోట ఎంఈఓ వెంకట సురేష్, జిల్లా సహితవిద్య సమన్వయ కర్త శకుంతల పాల్గొన్నారు.

# అరకు కాఫీ వ్యాపారం పెరగడానికి పటిష్ట చర్యలు

**పాడేరు, (విశాఖ సమాచారమ్):** అరకు గిరిజన కాఫీ వ్యాపారం పెరగడానికి పటిష్టమైన చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో గిరిజన ప్రాంతంలో పండించే కాఫీకి ప్రత్యేక గుర్తింపు పొందుతోందన్నారు. ఈ ఏడాది ఐటిడిఏ, జిసిసి సంయుక్తంగా 600 టన్నుల పార్చిమెంట్ కాఫీ సేకరణ చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో గిరిజన సహకార సంస్థ, కాఫీ అధికారులు వ్యవసాయ, మార్కెటింగ్, ఉద్యానవన అధికారులతో కాఫీ విక్రయాలు, మార్కెటింగ్ సదుపాయాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన కాఫీ పళ్లు సేకరించే విధంగా గిరిజన రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. నాణ్యమైన కాఫీ పళ్లు సేకరిస్తే గిరిజన రైతులకు మంచి గిట్టుబాటు ధర పొందడానికి అవకాశం ఉందన్నారు. అధికారులు గిరిజన కాఫీ రైతులకు గిట్టుబాటు ధర అందించడానికి కృషి చేయాలని చెప్పారు. చింతపల్లి కేంద్రంలో కాఫీ వేలం నిర్వహించడానికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని స్పష్టం చేసారు. కాఫీ రైతులతో రైతు



ఉత్పత్తిదారుల ఆర్గనైజేషన్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. రైతులు కాఫీ పళ్లను మూడు నాలుగు విడతల్లో సేకరించకుండా ఏడుసార్లు సేకరించే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. గిరిజన సహకార సంస్థ, ఐటిడి ఏ సంయుక్తంగా కాఫీ నిల్వ చేయడానికి అవసరమైన గొడౌన్లను గుర్తించాలని అన్నారు. సెర్ప్ మాదిరిగా కాఫీ రైతుల స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. కాఫీ పళ్లు సేకరణలో లైజాన్ వర్కర్లు, మండల ఉద్యానవన అధికారులు భాగ స్వామ్యం ఉండాలని స్పష్టం చేసారు.

ఈ సమావేశంలో జిసిసి ఎం.డి కల్పనా కుమారి, ఐటిడి ఏ పిఓ వి. అభిషేక్ పర్చువల్ గాను, కాఫీ సహాయ సంచాలకులు ఎన్. అశోక్, కాఫీ బోర్డు డి.డి. రమేష్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి. ఎస్ .నంద్, మార్కెటింగ్ సహాయ సంచాలకులు రాకేష్, జిసిసి డి. ఎం.లు సింహాచలం, దేవరాజ్ తదితరులు పాల్గన్నారు.

## ఈ చిప్ తో కొన్ని నిమిషాల్లోనే గుండెపోటు ముప్పును పసిగట్టవచ్చు!

శాస్త్రవేత్తలు కొత్త తరహా రక్తపరీక్షను అభివృద్ధి చేశారు. ఒక చిన్న చిప్ సాయంతో నిర్వహించే ఈ రక్తపరీక్షతో గుండెపోటు వచ్చే ప్రమాదాన్ని కొన్ని నిమిషాల్లోనే పసిగట్టవచ్చుట.

ఈ చిప్ ఆధారిత రక్తపరీక్షను అమెరికాకు చెందిన జాన్స్ హాప్కిన్స్ యూనివర్సిటీ అభివృద్ధి చేసింది. 5 నుంచి 7 నిమిషాల వ్యవధిలోనే ఈ బ్లడ్ టెస్టు పూర్తవుతుంది. ఇతర టెస్టులకు గంటల కొద్దీ సమయం పడుతుండగా, ఈ టెస్టుతో నిమిషాల్లోనే ఫలితం వచ్చేస్తుందని పరిశోధకులు చెబుతున్నారు.

ఈ బ్లడ్ టెస్టు కోసం హాప్కిన్స్ వర్సిటీకి చెందిన సహాయ పరిశోధక శాస్త్రవేత్త పెంగ్ ఝెంగ్, ఆయన బృందం ఒక చిన్న చిప్ ను




రూపొందించింది. ఇందులో నానో టెక్నాలజీ వినియోగించారు.

## గుర్ల లో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలి



**విజయనగరం:** గుర్ల లో అతిసారం తో బాధ పడుతున్న వారిని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు బుధవారం పరామర్శించారు. వారి కుటుంబసభ్యులతో మాట్లాడి ఏం జరిగిందని వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో పారిశుధ్యం సరిగా లేకపోవడం వలన వ్యాధుల బారిన పడుతున్నారని, నిధులకు కొరత లేదని, వెంటనే సానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ తో మాట్లాడి అతిసారం కు కారణాలను అడిగారు. జిల్లా పరిషత్ లో నిధులు ఉన్నాయని, వెంటనే పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ కు తెలిపారు. ఎం.పి.డి.ఓ , ఈ.ఓ.పి.ఆర్.డి లు గ్రామం మొత్తం బ్లీచింగ్, క్లోరినేషణ్ చేయాలనీ తెలిపారు.

## ఘనంగా పల్లె పండుగ వారోత్సవాలు

**పరవాడ, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు పెందుర్తి నియోజకవర్గం పరవాడ మండలంలో పల్లె పండగ-పంచాయతీ వారోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పరవాడ మండలం పెదముసిడివాడ, కల్లూరు, తానం , భరణికం, పరవాడ పలు గ్రామపంచాయతీ లలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు విచ్చేసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో , ఎమ్మార్వో ,పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ కి సంబంధించిన డీఈ , ఏఈ గ్రామ పంచాయతీల సెక్రటరీలు,సర్పంచులు ఎంపీటీసీలు మాజీ జడ్పిటిసి సభ్యులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు,మూడు పార్టీలకు సంబంధించిన మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ పెద్దలు, గ్రామ సీనియర్ నాయకులు మరియు పరవాడ మండలం ఉమ్మడి ఎన్డీఏ మహాకూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సరికొత్త కైలాక్‌తో తన నూతన యుగాన్ని ప్రారంభించిన స్కోడా ఆటో ఇండియా

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్కోడా ఆటో ఈ ఏడాది ఫిబ్రవరిలో కాంపాక్ట్ ఎస్‌యువి ప్రకటనతో భారతదేశంలో తన బ్రాండ్‌కు మరింత ప్రాచుర్యాన్ని పెంచుకోవాలనే ఆకాంక్షను స్పష్టం చేసింది. తన నూతన వాహనానికి కైలాక్ అని నామకరణ చేసి దేశవ్యాప్తంగా క్యాంపెయిన్‌ను ప్రారంభించింది. ఈ నూతన వాహనాన్ని నవంబరు 6, 2024న ప్రపంచవ్యాప్తంగా ప్రదర్శించనున్నారు. కైలాక్‌తో, స్కోడా ఆటో ఇండియా పలు రకాల ఎస్‌యువిలను ఆఫర్ చేస్తుండగా, ఇందులో కోడియాక్ మరియు స్కోడా ఆటో ఇండియా 2.0 నుంచి మొదటి లాంచ్ కూడా ఉండగా, ప్రాజెక్ట్, మిడ్-సైజ్ ఎస్‌యువి, కుషాక్ కూడా ఇందులో ఉన్నాయి. కైలాక్ స్కోడా ఆటోను సబ్-4మీ విభాగంలో అందుబాటులోకి తీసుకువస్తుండగా, భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న సెగ్మెంట్‌లలో ఒకటిగా, ఇది మొత్తం భారతీయ కార్ల మార్కెట్‌లో దాదాపు 30% వాటాను కలిగి ఉంది. కైలాక్ తన ఆధునిక, బోల్డ్ మరియు మస్కులర్ స్టైలింగ్, నిరూపితమైన స్కోడా డ్రైవింగ్ డైనమిక్స్, రాజీపడని భద్రత మరియు మంచి ఫీచర్ల కలయికతో కాంపాక్ట్ ఎస్‌యువి సెగ్మెంట్‌కు కొత్త కోణాన్ని జోడించేందుకు సిద్ధంగా ఉంది. కైలాక్‌ను విడుదల చేయడం ద్వారా స్కోడా ఆటో భారతదేశంలో 'న్యూ ఎరా'లోకి ప్రవేశిస్తోంది. ఇది యూరప్ వెలుపల బ్రాండ్‌కు అత్యంత ముఖ్యమైన మార్కెట్.

స్కోడా ఆటో ఫోక్స్‌వ్యాగన్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ మరియు సీఈఓ పియూష్ అరోరా మాట్లాడుతూ, 'స్కోడా ఇండియా నుంచి మొదటి కాంపాక్ట్ ఎస్‌యువి కైలాక్‌ను అందించడం మాకు గర్వకారణం. కైలాక్ రూపకల్పన, అధిక స్థాయి లోకలైజేషన్‌తో తయారు చేశాము. ఇది మా 'మేక్ ఇన్ ఇండియా' నిబద్ధతను బలోపేతం చేస్తుంది. ఇది మా విలువకు పెద్ద పీట వేసే వినియోగదారులు కోరుకునే ప్రాక్టికల్ ఫీచర్‌లతో పాటు డ్రైవింగ్ డైనమిక్, సేఫ్టీ మరియు కంఫర్ట్ గ్రూప్ డీఎన్ఏని సూచిస్తుంది. ఈ ఉత్పత్తి భారతీయ వినియోగదారుల మైండ్‌సెట్‌తో ప్రతిధ్వనిస్తుందని నేను ఖచ్చితంగా భావిస్తున్నాను. కైలాక్, భారతదేశంలో తయారైంది మరియు ఇంజనీరింగ్ చేయబడింది. ఇది భారతదేశపు గేమ్‌చేంజర్ అవుతుంది" అని ధీమా వ్యక్తం చేశారు.

మోడరన్, బోల్డ్ మరియు మస్క్యులర్: నూతన వినియోగదారులను ఆకర్షించే కైలాక్ భారతీయ వినియోగదారుల అభివృద్ధి చెందుతున్న ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకుని కైలాక్‌ను తయారు చేశారు.

## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కైలాష్‌పూర్ బ్రాంచ్ పెన్షనర్ల సమస్యలపై ప్రత్యేక సమావేశం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కైలాష్‌పూర్ బ్రాంచ్ పెన్షనర్ల సమస్యలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశానికి బ్యాంకు శాఖ ముఖ్య మేనేజర్ జామి మోహనబాబు అధ్యక్షత వహించారు. సమావేశంలో పింఛన్‌దారుల సమస్యలపై ప్రత్యేకంగా చర్చించారు.

ఈ సమావేశంలో రైల్వే పెన్షనర్స్ ఫెడరేషన్ విశాఖపట్నం ప్రధాన కార్యదర్శి వేగి నాగేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 100 మందికి పైగా పెన్షనర్లు పాల్గొన్నారు! వీరితో పాటు బ్యాంకు అధికారులు, సర్వీస్ మేనేజర్ దుర్గాప్రసాద్, ఫీల్డ్ మేనేజర్ రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చంపావతి నీటి ప్రవాహం లో కళేబరాలు కొట్టుకురావడం అపోహ మాత్రమే



**విజయనగరం:** చంపావతి నీటి ప్రవాహం లో ఎగువ ప్రాంతం నుండి కళేబరాలు కొట్టుకు రావడం వల్లనే నీరు కలుషితం అయి గుర్ల లో అతిసారం ప్రబలింది అనే వార్త అపోహ మాత్రమే నని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబెడ్కర్ స్పష్టం చేశారు. అక్కడి నీటికి పరీక్షలు జరపగా నెగటివ్ వచ్చిందని, ఆ నీరు కలుషితం కాలేదని తెలిపారు. ఇలాంటి వదంతులను ప్రజలు నమ్మవద్దని, ప్రస్తుతం పరిస్థితి అంతా అదుపులోనే ఉందని తెలిపారు.

## కబ్జాదారుల నుంచి జర్నలిస్టులకు రక్షణ కల్పించండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జర్నలిస్టులపై తరచూ కబ్జాదారులు చేస్తున్న దాడులను అరికట్టాలని, వారి నుంచి తగు రక్షణ కల్పించాలని కోరుతూ"విశాఖ టుడే"దినపత్రిక అధినేత మహేష్ బాబు ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులు జిల్లా కలెక్టర్ హరేంద్రప్రసాద్ వినతిపత్రం సమర్పించారు. ప్రధానంగా గాజువాకలో జరుగుతున్న భూకబ్జాలపై వార్తలు ప్రచురిస్తే కొంతమంది అధికారులు కబ్జాదారులకు సహకరిస్తూ వార్తలు రాసిన విలేకరుల పైన యాజమాన్యాల పైన తప్పుడు కేసులు బనాయిస్తున్నారని దీన్ని అరికట్టాలని కలెక్టర్ కోరారు. అధికారులు తాము ప్రచురించే వార్తల్లోని వాస్తవాలను పక్కనపెట్టి కబ్జాదారులకు సహకరిస్తున్నారని ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాల్సిన అధికారులు కబ్జాదారులకు సహకరిస్తూ అవినీతికి పాల్పడుతున్నారని దీనిని వెలుగులోకి తీసుకొస్తున్న జర్నలిస్టులను మానసికంగా శారీరకంగా హింసిస్తున్నారని తెలిపారు. వాస్తవాలను పరిగణలోకి తీసుకొని తగు విచారణ చేయాలని అంతేకాకుండా పత్రికా స్వేచ్ఛకు భంగం వాటిల్లకుండా చూడాలని కలెక్టర్ ను కోరారు. వార్తలు రాస్తున్న విలేకరులపై తప్పుడు కేసులు బనాయిస్తున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. దీనికైనా సానుకూలంగా స్పందిస్తూ తక్షణ విచారణ చేయిస్తానని పత్రిక విలేకరులకు ప్రభుత్వ పరంగా తగు రక్షణ కల్పిస్తామని కబ్జాదారులకు వంతపడుతున్నారు అధికారుల పై విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో మహేష్ బాబు తో పాటు నగరంలోని వివిధ పత్రికల్లో పనిచేస్తున్న పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

## ఆ మహిళ చెప్పింది విని చంద్రబాబు కళ్లు చెమర్చాయి: వర్ల రామయ్య

రాష్ట్రంలో కొలువుదీరిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అన్నారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న మహిళ కుటుంబానికి సీఎం చంద్రబాబు ఆదేశాలతో ఎలాంటి మేలు జరిగిందన్నది వర్ల రామయ్య వివరించారు. మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాకు వెల్లడించారు.

"గుంటూరు జిల్లా తాడికొండ మండలం కంతేరు గ్రామానికి చెందిన కర్లపూడి వెంకాయమ్మ ముఖ్యమంత్రి చంద్రబాబుకు 45 రోజుల క్రితం తన సమస్యలను వివరిస్తూ వినతిపత్రం ఇచ్చింది. ఒంటరి మహిళగా అనేక ఇబ్బందులు పడుతున్నానని, తన కుమారుడికి సరైన జీవనోపాధి లేదని విన్నవించింది. తనకు కిడ్నీల సమస్య ఉందని, ప్రతి 3 నెలలకు డయాలసిస్ చేయించుకోవాల్సిన పరిస్థితి ఉందని ఆమె వివరించింది. సరైన ఇల్లు కూడా లేదని చాలా ఇబ్బందులు పడుతున్నామని ముఖ్యమంత్రికి వివరించింది.


వెంకాయమ్మ సమస్యలు విన్న ముఖ్యమంత్రికి కళ్లు చెమర్చాయి. వెంటనే వెంకాయమ్మ కుటుంబానికి తగిన న్యాయం చేయాలని సంబంధిత అధికారులకు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఆదేశాలు వెళ్లాయి. ఈ క్రమంలో... వెంకాయమ్మకు రూ.1.80 లక్షలతో ఇల్లు మంజూరైందని గుంటూరు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చారు. అదేవిధంగా వెంకాయమ్మ కుమారుడు వంశీకి గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ లో ఆఫీస్ సబార్డినేట్ గా ఉద్యోగం ఇస్తూ అధికారులు ఉత్తర్వులు ఇచ్చారు. ఎన్డీఏ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని చెప్పడానికి వెంకాయమ్మ కుటుంబానికి చేసిన సాయం ఓ నిదర్శనం" అని వర్ల రామయ్య వివరించారు.

రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని వర్ల రామయ్య స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షల మేరకు ప్రజాస్వామ్యబద్ధంగా నడిచే ప్రభుత్వమని.. అరాచకం, అడ్డగోలుతనం, అవినీతికి ఈ పాలనలో చోటు లేదని ఉద్ఘాటించారు. పేదలను, ఆపన్నులను ఆదుకునే ప్రభుత్వం ఎన్డీఏ ప్రభుత్వమని... ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరిల లక్ష్యం ఒక్కటేనని... పేదలకు అండగా నిలవడం అని వర్ల రామయ్య పేర్కొన్నారు.

"వైసీపీ పాలన ప్రజా కంఠక పాలనగా సాగింది. అందుకే ప్రజలచే ఛీత్కారానికి గురై తరిమి తరిమి కొట్టబడింది" అని వర్ల రామయ్య అన్నారు.

వెంకాయమ్మకు, వంశీకి ప్రభుత్వం నుండి వచ్చిన ఉత్తర్వులను టీడీపీ నాయకులతో కలిసి అందించారు. కూటమి ప్రభుత్వం పేదవారికి ఎల్లవేళలా అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేశ్, నాయకులు ఎస్పీ సాహెబ్, విద్యాసాగర్ పాల్గొన్నారు.

## సెయింట్ జోసెఫ్ లో పీజీ స్పాట్ అడ్మిషన్లు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జ్ఞానాపురం సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో 16, 17, 18 తేదీల్లో పిజి కోర్సుల్లో మిగిలిన సీట్ల భర్తికి స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు కళా శాల ప్రిన్సిపాల్ సిస్టర్ డా.షైజీ తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు బుధవారం నుండి తమ వివరాలను కళాశాల కార్యాలయంలో నమోదు చేసుకోవాలన్నారు .ఏపిసెట్, ఎజీ సెట్లు రాసిన రాయకపోయినా ప్రవేశానికి అర్హులేనని ఆమె తెలిపారు. ఎంఎ ఇంగ్లీషు, ఎమ్మెస్సీ మా థమెటిక్స్, ఆర్గానిక్ కెమిస్ట్రీ, సైకాలజీ, హెూమ్ సైన్స్ లో ఖాళీలు ఉన్నాయన్నారు. వీటితో పాటు డిగ్రీ లో కూడా కొన్ని కోర్సుల్లోఖాళీలు ఉన్నాయన్నారు కళాశాల పనివేళల్లో సంప్రదించవచ్చు.

# ఏపీలో మహిళలకు ఫ్రీ బస్సు పథకం?



**అమరావతి, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు పథకంపై హామీ ఇచ్చింది ఇప్పటికే పలు సందర్భాల్లో మంత్రులు.. ఎమ్మెల్యేలు దీనిపై మాట్లాడారు.

అయితే, మొత్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం అయ్యే రోజు రానే వచ్చింది.. మహిళలకు ఉచిత బస్సు పథకంపై చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ కీలక ప్రకటన చేశారు.

దీపావళికి ఉచిత సిలిండర్ అమలు చేస్తామని, ఆ మరుసటి రోజు నుంచే మహిళలకు ఫ్రీ బస్ స్కీమ్ అందుబాటులోకి వస్తుందన్నారు.

మహిళల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాటు పడుతున్నారని.. పేదల కోసం రేషన్ కార్డులు, ఎన్టీఆర్ గృహాలు, మరిన్ని పెన్షన్లు ఇస్తామని చెప్పారు గురజాల జగన్ మోహన్..

పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జగన్ మోహన్.. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పల్లెలు బాగుంటేనే అంతా బాగుంటుందని నమ్మే వ్యక్తి సీఎం చంద్రబాబు అన్నారు..

పల్లె నుంచి సీఎం స్థాయికి ఎదిగిన వ్యక్తి చంద్రబాబు.. అందుకే ఆయనది మంచి మనసు అన్నారు.. గత ఐదేళ్ల కాలంలో ఏ ఒక్క నాయకుడైనా వచ్చి.. మీ సమస్యలు అడిగి తెలుసుకున్నాడా? అని ప్రశ్నించారు..

మేం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం.. ఇప్పటికే పెన్షన్ ఇస్తున్నాం.. దీపావళి నుంచి మీకు సిలిండర్లు ఇస్తాం.. ఉచిత బస్సు ప్రయాణం కూడా మొదలు అవుతుందన్నారు.. ప్రతీ 6 నెలలకు ఓసారి గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తాం అన్నారు..

దీపావళికి ఉచిత సిలిండర్ అమలు చేస్తామని, ఆ మరుసటి రోజు నుంచే మహిళలకు ఫ్రీ బస్సు అమల్లోకి తెస్తామని వెల్లడించారు.. మహిళల సంక్షేమం కోసం సీఎం చంద్రబాబు పాటు పడుతున్నారు.. పేదల కోసం రేషన్ కార్డులు, ఎన్టీఆర్ గృహాలు, మరిన్ని పెన్షన్లు ఇస్తామని తెలిపారు.

## ప్రజా దర్బార్ కార్యక్రమంలో అర్జీలు స్వీకరించిన పీలా



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** గుంటూరు తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలు మేరకుప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొని ప్రజలు, భాదితులు నుండి అర్జీలను రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ , మాజీ మంత్రి కె ఎస్ జవహర్ తో కలిసి అర్జీలను స్వీకరించారు.ఈ సంధర్భంగా వారుసంబధిత శాఖల అధికారులతో మాట్లాడి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ సంధర్భంగా ప్రజా దర్బార్ కార్యక్రమానికి పెద్ద ప్రజలు తరలి వచ్చారు.

# విశాఖ డైరీ అక్రమాలను అరికట్టండి: పాల ఉత్పత్తి దారుల ఆస్తులను కాపాడండి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఉమ్మడి విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో వ్యవసాయం తరువాత ప్రధాన జీవనాదారం పాడి. ఈ జిల్లాల పరిధిలోని దాదాపు 3500 గ్రామాలకు చెందిన 3లక్షల మంది పాడి రైతులు పాల ఉత్పత్తి సంఘాల ద్వారా విశాఖ డెయిరీకి పాలను ఉత్పత్తి చేస్తున్నారు. అటువంటి పాడి రైతుల ఆస్తులను పరిరక్షించి, ప్రోత్సహించాల్సిన విశాఖ డెయిరీ పాలకవర్గం తమ సొంత ఆస్తులను కూడబెట్టుకోవడానికి అనేక తప్పుడు మార్గాలను ఎంచుకొని వివిధ రూపాల్లో అవినీతికి పాల్పడుతుంది. పాల ఉత్పత్తిదారులకు చెందిన ఆస్తులను కొద్ది మంది వ్యక్తులు తమ సొంతం చేసుకుంటున్నారు. 2016లో 1100 కోట్లు ఉన్న టర్నోవర్ 2020లో అది సుమారు 2000 కోట్లు దాటింది. ఇప్పుడు 2వేల కోట్ల టర్నోవర్ నుండి నేడు నష్టాల బాటలో, అప్పులు వేటలకు తీసుకొచ్చిరని అనేక ఆరోపణలు వ్యక్తమౌతున్నాయి. ఈ తరహా అవినీతి, అక్రమాల ప్రయత్నాలను వెంటనే నిలిపివేయడానికి ప్రభుత్వం జోక్యం చేసుకొని సిబిఐ తో విచారణ జరిపించేలా తగిన చొరవ తీసుకోవాలని సిపిఎం అనకాపల్లి జిల్లా కమిటీ కోరుతుంది.

**వాటిలో కొన్ని అంశాలు :**

1) విశాఖ డైరీ కి విజయనగరం జిల్లా మేరకుముడుదాం మండలం గార్బాం గ్రామంలో ఖాతా నెంబర్ 3000111 - 2 2 0 4 శ్రీ విజయ విశాఖ మిల్క్ ప్రొడ్యూసర్స్ కంపెనీ లిమిటెడ్ పేరుతో 50 ఎకరాలు భూమి కొన్నారు. ఈ భూమిని ఎకరం 38 లక్షల చొప్పున కొన్నారు. ఈ ప్రాంతంలో ఎకరం భూమి 10 లక్షలు కూడాలేదు. అయినప్పటికీ అంత ఎక్కువ ధరతో కోట్లాది రూపాయలను ఇక్కడ వెచ్చించారు. ఇది విజయనగరం జిల్లాలోని వైయస్సార్ పార్టీ నాయకులుగా ఉన్న చిన్న శ్రీను సారధ్యంలో జరిగింది. విజయనగరంలోని వైజాగ్ జిందాల్ దగ్గర 5 ఎకరాలు, శ్రీకాకుళం జిల్లాలోని పెదపాడు వద్ద కూడా భూములను డ్కెరీ కొన్నాది.

2) డైరీ ఎంప్లాయిస్ కు ఇల్లు నిర్మిస్తామని పేరుతో పెందుర్తి మండలం నరవ గ్రామంలో సర్వే నెంబరు 368, 360 లో 3. 20 ఎకరాలు సెంట్లు భూమిని "విశాఖ డెయిరీ మిల్క్ ప్రొడ్యూసర్స్ ఎంప్లాయిస్ మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్" పేరుతో కొనడం జరిగింది. ఈ భూమిలో ఆడారి కుటుంబానికి చెందిన ఇద్దరు కొడుకులు ఒక కూతురుకు 90 సెంట్లు భూమిని ఈ హౌస్ బిల్డింగ్ సొసైటీ వారి దగ్గర నుంచి ఉచితంగా వీరి పేరు న రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఒక్కొక్కరికి 30 సెంట్లు చొప్పున 90 సెంట్లు ను ఆనంద్ కుమార్,ఆడారి సంతోష్ కుమార్, పిల్లా రమాకుమారి అప్పనంగా కొట్టేశారు. మిగిలిన 2 ఎకరాల 30 సెంట్లు డెవలప్మెంట్ కట్టబెట్టి నాసిరకమైన కట్టడాలతో 80 మందికి హౌసింగ్ కట్టించారు. మిగిలిన భూమి హౌసింగ్ నిర్మాణాలు చేసి ఇదే కుటుంబ సభ్యులు అద్దులకు ఇచ్చి అనుభవిస్తున్నారు. ఈ విషయమై 5 గురు ఎంప్లాయిస్ ఇప్పటికే కోర్టుకెక్కి పోరాడుతున్నారు. సెకండ్ ఫేజ్ లో మరో 120 మంది ఎంప్లాయిస్ కు హౌసింగ్ కట్టిస్తామని ఒక్కొక్కరి దగ్గర నుంచి 1,50,000 నుంచి 1,80,000 వరకు వసూలు చేశారు. ఇప్పటికీ లేఔట్లు వేయకుండా ఇల్లు కట్టించకుండా వారికి మొండి చేయి చూపారు.

3) పాల సొసైటీ సెక్రటరీల ట్రస్టు కు వచ్చే కమిషన్ సుమారు 10 కోట్ల రూపాయల లో రెండు కోట్ల రూపాయల ఇన్ కం టాక్స్ కట్టకపోవడంతో డిపార్ట్మెంట్ నుంచి నోటీసులు తీసుకోవడం జరిగింది. ఈ ఫండ్‌ను గర్భం లోని భూమి కోసం వినియోగిస్తున్నట్లు తీసుకొని ఆడారి ఆనంద్ కుమార్ ఎన్నికల్లో 6 కోట్ల రూపాయలను ఖర్చు చేశారు. ఇటీవల జరిగిన బోర్డు మీటింగ్‌లో పాల సొసైటీల సెక్రటరీలు ఈ డబ్బు కోసం డిమాండ్ చేసి అడిగినా ఎటువంటి సమాధానం లేదు. అలాగే విజయనగరానికి చెందిన కోలా కోటమయ్య అనే డ్కెరెక్టర్ వాళ్ళ అల్లుడు డ్కెరీ ఎంప్లాయ్ గా ఉంటూనే డ్కెరీ పేరుతో వై జంక్షన్ లో కొన్న 20 ఎకరాల భూముల్లో 20 సెంట్లు భూమిని అప్పనంగా కొట్టేసి ఒక విలాసవంతమైన ఇల్లు కట్టుకొని నివాసం ఉంటున్నాడు.

4) అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం స్కిల్ డెవలప్ మెంట్ పేరుతో ప్రవేశపెట్టిన ట్రెనింగ్ ప్రోగ్రామ్" దీన్ దయాల్ గ్రామీణ కౌసల్య యోజన" పాడి రైతులకు వారి పిల్లలకు స్కిల్ డెవలప్ మెంట్ పేరుతో 3 నుంచి 12 నెలల ప్రోగ్రాం లో డెయిరీ స్కూల్ లో మిలీనియం సాఫ్ట్ వేర్ తో టై అప్ అయ్యి వారికి కొట్లాది రూపాయలను అప్పనంగా బదిలీ చేశారు.

5) డెయిరీ "గంగా మిల్క్" పాల ప్యాకెట్ల తయారీకై 4% సేల్స్ టాక్స్ కట్టాల్సి ఉండగా ఇది ఎగ్గొట్టి 70 నుంచి 80 కోట్లు బకాయి పడితే ఇది ట్రిబ్యునల్ లో కేసు వేయగా అక్కడి నుంచి హైకోర్టులో కేసు కోసం డైరీ నిధులను 35 కోట్ల రూపాయలు కోర్టులో డిపాజిట్ చేశారు. ఈ రకంగా వాస్తవంగా కట్టాల్సిన టాక్స్ కట్టకుండా ఇప్పుడు ఈ కోర్టు కేసు ఓడిపోతే రైతులు సొమ్ము డైరీ నిధులను 100 కోట్ల వరకు టాక్స్ కట్టాల్సి ఉంటుంది.

6) అదేవిధంగా విశాఖ డెయిరీ ఎండిగా ఉన్న సరగడం వెంకటరమణ నేడు 10 లక్షలు జీతంతో మేనేజింగ్ డైరెక్టర్ గా ఉన్నారు. ఈయన విశాఖపట్నంలోని వాల్తేరు క్లబ్ మెంబర్ షిప్ కోసం 25 లక్షల రూపాయలు డైరీ సొమ్మును కట్టారు.

7) విశాఖపట్నంలోనే ఖరీదైన ప్రాంతంగా ఉన్న చినగదిలిలో 7.95 ఎకరాలు సర్వే నెంబరు 13.21, 26లలో 500 కోట్ల రూపాయలు విలువచేసే ఈ భూమిని తీసుకుని ప్రభుత్వానికి ఎటువంటి ఒక్క పైసా కట్టకుండా నిర్మాణాలు చేయడంతో పాటు అక్కడ నుంచి వ్యాపార పనులు చేయిస్తున్నారు. ఈ కట్టడాలకు కి జీవీఎంసీ నుంచి అనుమతులు గాని, పన్నులు గాని, ఖాళీ స్థల టాక్స్ గాని కట్టకుండా మేనేజ్ చేసుకుంటూ వస్తున్నారు. ఈ రకంగా ఈ 500 కోట్ల భూములను ఆధారం చేసుకుని మొన్నటి ఎన్నికల్లో జగన్ పార్టీకి 200 కోట్ల రూపాయలు బదలాయించినట్లుగా తెలుస్తోంది. ప్రభుత్వ భూమి ఏ విధమైన అనుమతులు లేకుండా బదలాయించుకుని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న అధికారులు గానీ ప్రభుత్వం గానీ అక్కడ డైరీ కార్యకలాపాల నిర్వహిస్తున్న ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఈ ప్రాంతంలోనే ఆసుపత్రులు ఉండటంతో పాటు డైరీ ఉత్పత్తుల వల్ల ఏర్పడుతున్న దుర్వాసన, బ్యాక్టీరియా వంటి వాటితో ఇబ్బంది పడుతున్నామని అనేక ఫిర్యాదులు కూడా ప్రభుత్వానికి చేసి ఉన్నారు. అంతటితో ఆగక ఈ డైరీ డబ్బులను ఆడారి కుటుంబం తన ఇష్టానుసారంగా వాడుకోవడం తోపాటు అమెరికాలో 500 ఎకరాల్లో వేసిన వెంచర్ లో పెట్టుబడులు పెట్టినట్లు , అలాగే షీలా నగర వద్ద పది ఎకరాల లేఅవుట్లు వేసి ప్రభుత్వ అనుమతి లేకుండానే వీటన్నిటిని ముక్కలు ముక్కలు చేసి అమ్మటంతో మొన్నటి ఎన్నికల ముందు చేసిన వ్యవహారంగా ఉన్నది.

ఈ రకంగా ఆడారి కుటుంబం, మేనేజింగ్ డైరెక్టర్, కాంట్రాక్టర్లు బిఆర్ నాయుడు, సీనియర్ మేనేజరులు వీరంతా కలిపి రైతులను, ఉద్యోగులను, కార్మికులను పిప్పిచేసి పిండుకొని, వారి కష్టార్జితాన్ని ఇష్టానుసారంగా వాడుకుంటున్నారు. దీనిపై ఇప్పటికే ఇన్ కంమ్ టాక్స్ అధికారులకు, సిబిఐ ఎస్పీకి, ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ కు, నేషనల్ డ్కెరీ డెవలప్మెంట్ బోర్డు కు, రాష్ట్ర ప్రభుత్వానికి, రిజిస్టర్ ఆఫ్ కంపెనీస్ కి, కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ తదితరులకు ఫిర్యాదులు చేయడం జరిగింది.

కావున తమరు వెంటనే జోక్యం చేసుకొని విశాఖ డైరీ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి విశాఖ డెయిరీని, పాడిరైతులను కాపాడాలని కోరుతున్నాము.

# తిరుమల సర్వస్వం?

శ్రీనివాసుని దర్శించుకునేందుకు తిరుమలలోని మాడవీధులలోకి ప్రవేశించే భక్తులకు, ప్రధానగోపురానికి కుడివైపు ఒక మఠం కనిపిస్తుంది. దానిమీద శ్రీ వేంకటేశ్వరుడు ఎవరో భక్తునితో పాచికలాడుతున్న దృశ్యం ఉంటుంది. ఆ మఠమే హాథీరాం మఠం. ఆ భక్తుడే బావాజి! బావాజి బంజారా తెగకు చెందినవారు. కొన్ని వందల ఏళ్ల క్రితం తీర్థయాత్రలు చేస్తూ ఆయన ఉత్తరాది నుంచి తిరుమలకు చేరుకున్నారు.

అయితే శ్రీ వేంకటేశ్వరుని దివ్య మంగళ విగ్రహాన్ని చూసిన ఆయన మనసు అక్కడే లగ్నమైపోయింది. తోటి యాత్రికులంతా వెళ్లిపోయినా, ఆయన తిరుమలలోనే ఉండి నిత్యం వేంకటేశ్వరుని దర్శించుకునేవారు. అలా ఎంతసేపు ఆ మానుషమూర్తిని చూసుకున్నా బావాజీకి తనివి తీరేది కాదట.

ఆలయంలో గంటల తరబడి బావాజీ నిలబడి ఉండటం, అర్చకులకు కంటగింపుగా మారింది. అతనెవరో తెలియదు, అతని భాషేమిటో అర్థం కాదు. అలాంటి వ్యక్తి నిరంతరం గుడిలో ఉండటం అనుమానాస్పదంగా భావించిన అర్చకులు ఆయనను బయటకు గెంటివేశారు. ఇకమీదట ఆలయంలోకి రాకూడదంటూ కట్టడి చేశారు.

శ్రీనివాసుని దర్శనభాగ్యం కరువైన బావాజి చిన్నపిల్లవాడిలా విలపించాడు. సాక్షాత్తూ ఆ దేవుడే తనని గెంటివేసినంతగా బాధపడ్డాడు. అలా రాత్రింబగలు కన్నీరుమున్నీరుగా తడుస్తున్న బావాజీని ఓదార్చేందుకు ఆ శ్రీనివాసుడే దిగిరాక తప్పలేదు.

నిన్ను నా సన్నిధికి రానివ్వకపోతే ఏం! నేనే రోజూ నీతో సమయం గడిపేందుకు వస్తుంటానని బావాజీకి అభయమిచ్చాడు. అలా నిత్యం రాత్రిపూట పవళింపు సేవ ముగిసిన తరువాత, ఆలయం ఎదురుగా ఉన్న బావాజీ మఠానికి చేరుకునేవాడు బాలాజీ.

పొద్దుపొడిచేవరకూ వారిద్దరూ కబుర్లతో కాలం గడిపేవారు. కొన్నిసార్లు కాలక్షేపం కోసం పాచికలూ ఆడుకునేవారు. అలా ఒకసారి....

బావాజీతో స్వామివారు పాచికలాడుతూ కాలాన్ని గమనించనేలేదు. సాక్షాత్తూ ఆ కాలస్వరూపుడే సమయాన్ని మర్చిపోయాడు.

సుప్రభాతవేళ సమీపించింది. జగన్నాథునికి మేల్కొలుపు పాడేందుకు అర్చకులు ఆలయాన్ని సమీపించసాగారు. ఆ చప్పుళ్లను విన్న వేంకటేశ్వరుడు దిగ్గున లేచి ఆలయం లోపలికి వెళ్లిపోయాడు. ఆ హడావుడిలో ఆయన కంఠాభరణం ఒకటి బావాజి మఠంలోనే ఉండిపోయింది.

ఆ ఉదయం మూలవిరాట్టుని అలంకరిస్తున్న అర్చకులు, ఆయన ఒంటి మీద అతి విలువైన కంఠాభరణం మాయమవ్వడం గమనించారు.

అదే సమయంలో తన మఠంలో ఉండిపోయిన కంఠాభరణాన్ని తిరిగి ఇచ్చేందుకు బావాజీ ఆలయం లోపలకి ప్రవేశించాడు. బావాజీ చేతిలో ఉన్న ఆభరణాన్ని చూడగానే అర్చకులు మరేమీ ఆలోచించలేదు. ఆ ఆభరణాన్ని లాక్కొని ఆయనను దూషిస్తూ స్థానిక నవాబు దగ్గరకు తీసుకుపోయారు.

సాక్షాత్తూ ఆ దేవుడే తనతో పాచికలాడేవాడంటే నమ్మేది ఎవరు! నవాబూ నమ్మలేదు.

బావాజీని కారాగారంలో పడేశారు. నిజంగానే ఆ శ్రీనివాసుడు ప్రతి రాత్రీ నీకోసం వచ్చే మాట నిజమే అయితే... నీకు ఒక పరీక్షను పెడుతున్నాం. ఈ కారాగారం నిండా బండెడు చెరుకు గడలు వేస్తాం. ఉదయం సూర్యుడు పొడిచే వేళకి అవన్నీ పొడిపొడిగా మారిపోవాలి. అని హుంకరించాడు నవాబు.

ఆ అర్థరాత్రి బావాజీని బంధించిన గది నుంచి ఏనుగు ఘీంకారాలు వినిపించాయి. అవేమిటా అని లోపలికి తొంగిచూసిన సైనికుల ఆశ్చర్యానికి అంతులేకుండా పోయింది. ఆ గదిలో నామాలు ధరించిన ఒక ఏనుగు, బండెడు చెరుకుగడలను సునాయాసంగా పిప్పి చేయసాగింది. మూసిన తలుపులు మూసినట్లే ఉన్నాయి. ఎక్కడి కావలివాళ్లు అక్కడే ఉన్నారు.

అయినా ఒక ఏనుగు లోపలికి చక్కగా ప్రవేశించగలిగింది. ఆ కార్యక్రమం జరుగుతున్నంతవరకూ బావాజీ రామనామస్మరణ చేస్తూనే ఉన్నారు. అప్పటి నుంచీ ఆయనకు హాథీరాం బావాజీ అన్న పేరు స్థిరపడిపోయింది.

హాథీరాం భక్తిని స్వయంగా చూసిన నవాబు ఆయనను ఆలయ అధికారిగా నియమించాడు.

హాథీరాంజీతో పాచికలాడి స్వామి తిరుమలలో తన ఆస్తున్నింటినీ పందెంగా పెట్టి ఓడిపోయాడని, అప్పటినుండి తిరుమల ఆలయం అతని వారసుల అధీనంలో ఉన్నదనీ కూడా ఒక కథనం ఉంది.

ఈస్టిండియా కంపెనీవారు దేవాలయాల నిర్వహణలో జోక్యం కలుగ జేసుకోకూడదని నిర్ణయించుకొన్న తరువాత (ఈ కథనం ఆధారంగా కావచ్చును) 1843లో ఆర్కాటు జిల్లా కలెక్టరు సనదు (ఉత్తర్వు) తో తిరుమల నిర్వహణను హాథీరాంజీ మఠం అధిపతికి అప్పగించారు

శ్రీ విశ్వ తేజా గోవిందా, శ్రీ గిరి నిలయ గోవిందా, నిర్గుణ రూప గోవిందా, తిరుమల వాస గోవిందా ।

గోవిందా హరి గోవిందా, వేంకట రమణా గోవిందా, గోవిందా హరి గోవిందా, వేంకట రమణా గోవిందా.

## శరద్ పూర్ణిమ శుభ సందర్భంగా, ఖంభోలాజ్ సాహిత్య సేవా సంస్థ ఆన్‌లైన్ కవి సమ్మేళనం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** బుధవారం శరద్ పూర్ణిమ శుభ సందర్భంగా, ఖంభోలాజ్ సాహిత్య సేవా సంస్థ ఆన్‌లైన్ కవిత్వ సమావేశాన్ని నిర్వహించింది.

ఆన్‌లైన్ కవి సమ్మేళనం 16 అక్టోబర్ 2024 ఉదయం 8 గంటలకు నిర్వహించబడింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కె. విశాఖపట్నం నుండి వి శర్మ హాజరయ్యారు, అతిథులను సంస్థ అధినేత డా. శైలేష్ వానియా 'శైల్' ద్వారా, డాక్టర్ ఉషా అగర్వాల్ ద్వారా సరస్వతి వందన్, ప్రీతి పర్మార్ ప్రీత్ ద్వారా మంచ్ సహాయ్. మొత్తం 15 మంది కవులు తమ రచనలను అందించగా, వాట్సాప్ గ్రూపులో 513 మంది నిండిపోయారు. డిజిటల్ సర్టిఫికేట్‌ను జాతీయ గీతం సిద్ధి వాఘేలా గుజరాత్ పంపిణీ చేసింది. జమూభాయ్ వి సోలంకి కవి ముస్కాన్ గుజరాత్ కవులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

### జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ (సీసీపీ) ప్రభాకర్ కి శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్.సి.ఆర్.డబ్ల్యూఏ అధ్యక్షులు బంగారు అశోక్ కుమార్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) చీఫ్ సిటీ ప్లానర్ (సీసీపీ)గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎ.ప్రభాకర్ ని స్మార్ట్ సిటీ రిపోర్టర్స్ వెల్ఫేర్అసోసియేషన్ అధ్యక్షులు బంగారు అశోక్ కుమార్ బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా విశాఖ నగరాన్ని మరింత సుందరికరణగా తీర్చిదిద్ది జీవీఎంసీని అభివృద్ధి పదంలో నడిపించాలని కోరారు.

## నిరాశ్రయులను షెల్టర్ కు తరలించిన పోలీసులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పోలీస్ కమీషనర్ శంకబ్రత బాగ్చీ ఇచ్చిన ఆదేశాల మేరకు వన్ టౌన్ సిఐ గారితో కలసి జాలారిపేట గాంధీ బొమ్మ వద్ద ఫుట్ పాత్ లపై నిద్రిస్తున్న వారి దగ్గరకు వెళ్ళాం. వారితో మాట్లాడాక చాలామంది స్థానిక మత్సకారులే అని తెలిసింది. ఇరుకు ఇళ్ళలో చోటులేక చల్లగాలి కోసం వృద్ధులు ఫుట్ పాత్ లను ఆశ్రయిస్తున్నారు. నలుగురు నిరాశ్రయులను షెల్టర్ కు తరలించడం జరిగింది. మిగిలిన వారికి కౌన్సిలింగ్ ఇచ్చి ఇళ్ళకు పంపించేయడం జరిగింది. వన్ టౌన్ మరియు AUTD సిబ్బంది ఈ సందర్శనలో పాల్గొన్నారు.

## పేలిన పెట్రోల్ ట్యాంకర్.. 90 మందికి పైగా మృతి



నైజీరియాలో పెను విషాదం చోటుచేసుకుంది. పెట్రోల్ ట్యాంకర్ పేలి 90 మందికి పైగా మృతిచెందారు. జిగావా రాష్ట్రంలోని మజియా పట్టణంలో మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ ఘటన చోటుచేసుకుంది.

కనో నుంచి బయల్దేరిన ఓ పెట్రోల్ ట్యాంకర్ అర్ధరాత్రి 12.30 గంటల సమయంలో ప్రమాదానికి గురైంది. డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో హైవేపై బోల్తా పడింది. ఈ విషయం తెలుసుకున్న కొంతమంది స్థానికులు ఇంధనం కోసం ట్యాంకర్ వద్దకు వెళ్లారు. వారు పెట్రోల్ తీసుకుంటుండగా ప్రమాదవశాత్తూ మంటలు చెలరేగి ట్యాంకర్ ఒక్కసారిగా పేలిపోయింది.

ఈ ఘటనలో 94 మంది మృతిచెందినట్లు స్థానిక పోలీసులు వెల్లడించారు. మరో 50 మంది వరకు గాయపడ్డారు. క్షతగాత్రుల్లో కొందరి పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు వెల్లడించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని సమాచారం. ట్యాంకర్‌కు దూరంగా ఉండమని ప్రజలను హెచ్చరించినప్పటికీ ఎవరూ వినిపించుకోలేదని, ఒక్కసారిగా ఎగబడటంతో మృతుల సంఖ్య భారీగా ఉందని అధికారులు చెబుతున్నారు.

## మూడో ప్రపంచ యుద్ధం..ఉ.కొరియా సైన్యంలోకి 14 లక్షల మంది



చెత్త బెలూన్లు.. డ్రోన్లతో కరపత్రాలు.. సరిహద్దుల ధ్వంసం.. సైనిక విన్యాసాలు.. ఇలా అనేక పరిణామాల మధ్య ఉత్తర కొరియా-దక్షిణ కొరియా మధ్య వాతావరణం ఉద్రిక్తతంగా మారింది. చూస్తూ చూస్తూ ఉంటే ఇది ఎక్కడకు దారితీస్తుందో చెప్పలేని పరిస్థితి. తాజాగా ఉత్తర కొరియా తీసుకున్న నిర్ణయం చూస్తే ఏదో జరగబోతోందనే ఆందోళన కలుగుతోంది. ఇప్పటికే రష్యా-ఉక్రెయిన్ యుద్ధం.. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంతో సతమతం అవుతున్న ప్రపంచానికి మూడో యుద్ధం ముప్పు కూడా పొంచి ఉందనే భయం కనిపిస్తోంది. వారంలో 14 లక్షలు.. రెండు రోజుల్లోనే 190 లక్షల మంది యువకులు ఉత్తర కొరియా ఆర్మీలో చేరడం గగ్గోలు పుట్టిస్తోంది.

**చినికి చినికి కొరియా యుద్ధం..**

కొరియా ద్వీప కల్పంలోని ఉత్తర కొరియా, దక్షిణ కొరియా మధ్య ఎప్పుడూ ఉప్పు-నిప్పే.. రష్యా మద్దతుతో ఉత్తర కొరియా, అమెరికా అండాదండ ఉండే దక్షిణ కొరియా. దీన్నిబట్టే పరిస్థితి ఎలా ఉంటుందో తెలుసుకోవచ్చు. అలాంటి కొరియాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. దాయాదితో సరిహద్దులోని రోడ్లు, రైల్వే మార్గాలను రెండు రోజుల కిందట ఉత్తర కొరియా ధ్వంసం చేసేసింది. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తమ రాజధాని ప్యాంగ్ యాంగ్ పైకి దక్షిణ కొరియా డ్రోన్లను పంపుతోందని ఉత్తర కొరియా మండిపడుతోంది. వీటిలో లేఖలు ఉన్నాయని చెబుతోంది. అంటే.. తమ ప్రభుత్వంపై ఉత్తర కొరియా కుట్ర చేస్తోందనేది దాని ఆరోపణ.

**సైన్యాన్ని నింపేస్తోంది..**

నియతం కిమ్ పాలనలో ఉత్తరకొరియాలో అనుకున్నది జరగాల్సిందే. దీంతో వారం వ్యవధిలోనే 14 లక్షల మంది యువత ఉత్తర కొరియా సైన్యంలో చేరారు. దీంతో రెండు దేశాల మధ్య దాడులు పెరిగే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఉత్తర కొరియాలో కొత్తగా సైన్యంలో చేరినవారిలో లక్షలాది మంది విద్యార్థులు, యూత్ లీగ్ అధికారులు ఉన్నారు. కాగా, నిర్బంధ సర్వీసు పూర్తిచేసుకుని వచ్చినవారూ తిరిగి సైన్యంలో చేరారని తెలుస్తోంది. ఈ విషయాన్ని ఆ దేశ మీడియానే వెల్లడించింది. "యువకులు పవిత్ర యుద్ధంలో పోరాడాలని నిర్ణయించుకున్నారు. విప్లవ ఆయుధాలతో శత్రువును నాశనం చేస్తారు" అని పేర్కొనడాన్ని బట్టి చూస్తే దక్షిణ కొరియాపై దాడులకు ఉత్తర కొరియా దూకుడుగా ఉన్నట్లు స్పష్టమవుతోంది.

**దక్షిణ కొరియా కాల్పులు జరిపిందా?**

సరిహద్దుల్లో దాయాది ధ్వంసం ఓవైపు జరుగుతుండగా.. ప్రతిగా దక్షిణ కొరియా సైన్యం సరిహద్దు వద్ద హెచ్చరిక కాల్పులు జరిపిందే కథనాలు వస్తున్నాయి. అంతేగాక తమ ప్రజల భద్రతకు ప్రామాదం కలిగితే ఉత్తర కొరియాను తీవ్రంగా శిక్షిస్తామని హెచ్చరించింది. ఇదే నిజమైతే కొరియా ద్వీపకల్పం ప్రమాదంలో పడినట్లే. కాగా, 2000 సంవత్సరంలో ఉభయ కొరియాల మధ్య సంబంధాలు మెరుగుపడడంతో రోడ్లను నిర్మించారు. రెండు రైలు మార్గాలను ఏర్పాటు చేశారు. వీటికి భారీ భద్రత కల్పించారు. ఉత్తరకొరియా అణ్వాయుధాల అభివృద్ధి, ఇతర కారణాల వల్ల ఆ తర్వాత ఈ మార్గాలను మూసివేశారు.

**యుద్ధం జరిగితే దక్షిణ కొరియా ఖతం**

విద్యార్థులు, యూత్ లీగ్ అధికారులతో సహా సుమారు 14 లక్షల మంది యువకులు సైన్యంలో చేరడాన్ని ధ్రువీకరిస్తూనే ఉత్తర కొరియా మీడియా చేసిన భయంకరమైన హెచ్చరిక ఏమంటే.. 'విప్లవం, ఆయుధాలతో శత్రువును నాశనం చేసే పవిత్ర యుద్ధంలో పోరాడాలని యువకులు నిశ్చయించుకున్నారు. యుద్ధం జరిగితే ప్రపంచపటం నుంచి దక్షిణ కొరియా తుడిచిపెట్టుకుపోతుంది. దాని ఉనికిని అంతం చేసేందుకు సిద్ధంగా ఉన్నాం' అని పేర్కొంది.

## 36 వ వార్డులో పర్యటించిన వంశీకృష్ణ శ్రీనివాస్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** బుధవారం 36వ వార్డులో దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ వార్డులో పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు ఆయా ప్రాంతాల్లో జోనల్ కమిషనర్ ప్రభుత్వ సిబ్బందితో కలిసి వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా రంగరీజు వీధిలో ప్రజా అవసరాల మేరకు సామాజిక భవనం నిర్మించాలని కోరారు. పోలమ్మ గుడి పక్కన సామాజిక భవనం నిర్మాణం చేపట్టాలని, కొండవాలు ప్రాంతంలో యుజిడి పైపులు మార్చాలని , రంగారీజు సచివాలయం వద్ద సులబ్ కాంప్లెక్స్ తొలగించి, కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టాలని, అద్దె భవనంలో కొనసాగుతున్న లైబ్రరీకి శాశ్వత నిర్మాణం చేపట్టి లైబ్రరీని మార్చాలని ఏర్పాటు చేయాలని, రంగరీజు వీధిలో మెట్లు నిర్మించాలని , రంగారిగోతులు వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని , సత్యనారాయణ గుడి వద్ద వల్ల వాటర్ ట్యాంక్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టి ,గేట్లు , సెక్యూరిటీని ఏర్పాటు చేయాలని, సున్నపు వీధి పోలమాంబ గుడి ఆవరణలో ఆర్చ్ నిర్మించాలని ప్రజలు కోరారు . అదేవిధంగా వార్డులో డ్రైనేజీ, నీటి సరఫరా, వీధిలైట్లు, పరిశుభ్రత గురించి స్థానిక ప్రజలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ వార్డ్ లో ఏమైనా సమస్యలు వుంటే తెలియపరచాలని కోరారు. ప్రజలు ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేటట్లు కృషి చేయాలని అన్నారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం తీవ్ర కృషి చేస్తానని అన్నారు. వర్షంతో సైతం ఎమ్మెల్యే, ప్రభుత్వ సిబ్బంది పర్యటించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు . కార్యక్రమంలో జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, ప్రభుత్వ సిబ్బంది, సచివాలయసిబ్బంది , సిబ్బంది వివిధ విభాగాల సిబ్బంది, టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'మహా' పోరు.. మామూలు కాదయా!

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు రంగం సిద్ధమైంది. దేశంలో రెండో అతి పెద్ద శాసన సభ స్థానాలున్న రాష్ట్రంగా మహారాష్ట్ర నిలిచిన విషయం తెలిసిందే. ఉత్తరప్రదేశ్‌లో 403 స్థానాలు ఉండగా.. మహారాష్ట్రలో 288 స్థానాలు ఉన్నాయి. ఈ మొత్తం స్థానాలకు నవంబరు 20న ఎన్నికలు ఒకే విడతలో జరగనున్నాయి. దీనికి సంబంధించిన షెడ్యూల్ కూడా వచ్చేసింది. అయితే.. మహారాష్ట్ర పోరు మామూలుగా కనిపించ డం లేదు. ఈ ఎన్నికల్లో ఎటు వైపు పక్షమూ ఏకపక్షంగా లేకపోవడం చిత్రం.

అంటే.. ఒకే పార్టీ రెండుగా చీలిపోయి.. రెండు కూటములలో కీలక పాత్ర పోషిస్తోంది. అసలు రాష్ట్రంలో ఉన్న ప్రధాన పార్టీలన్నీరెండు కూటములుగా ఉన్నాయి. 1) మహావికాస్ అఘాడీ. ఇది బీజేపీ నేతృత్వం లోని కూటమి. ఈ కూటమి అధికారంలో ఉంది. దీనిలో బీజేపీ, శివసేన(ఏక్‌నాథ్ షిండే), ఎన్సీపీ(అజిత్ పవార్) ఉన్నాయి. అయితే.. బీజేపీకి గత 5 ఏళ్ల కిందట మద్దతుగా దారు ఉన్న శివసేనే కుప్పకూలి రెండుగా విడిపోయిన విషయం తెలిసిందే.

ఇక, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్సీపీ) కూడా రెండుగా చీలిపోయింది. పార్టీ వ్యవస్థాపకుడు శరద్ పవార్ నాయకత్వాన్ని వ్యతిరేకించిన ఆయన తమ్ముడి కొడుకు అజిత్ పవార్.. పార్టీని చీల్చేశారు. ఈయన ఎన్సీపీ(ఏపీ-అజిత్ పవార్)గా పెట్టుకుని ఎన్నికల సంఘం నుంచి తమదే అసలైన పార్టీ అని గుర్తింపు కూడా తెచ్చుకున్నారు. బీజేపీ, శివసేన, ఎన్సీపీలు కలిసి మహాయుతిగా కూటమి ఏర్పాటు చేసుకు న్నాయి. అయితే, మహాయుతికి వచ్చిన తొలి ఎన్నికలు ఇవే కావడం గమనార్హం.

ఇక, వాస్తవ శివసే(ఉద్ధవ్ ఠాక్రే వర్గం), వాస్తవ ఎన్సీపీ(ఎస్పీ-శరద్ పవార్)లు కాంగ్రెస్ కూటమిలో ఉన్నా యి. ఈ కూటమి మహా వికాస్ అఘాడీగా ఏర్పడింది. ఈ కూటమి కూడా తొలిసారి అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కొంటోంది. ఇలా.. కీలకమైన రెండు స్థానిక పార్టీలు.. చీలిపోయిన దరిమిలా.. వచ్చిన తొలి ఎన్నికలు ఇవే కావడం గమనార్హం. దీంతో అటు కాంగ్రెస్ నేతృత్వంలోని ఎంవీఏ, ఇటు బీజేపీ నేతృత్వంలోని మహాయుతిలు ఎన్నికల్లో విజయం కోసం పరితపిస్తున్నాయి.

సీఎం ఏక్‌నాథ్ షిండే సర్కారు ఎండగట్టేందుకు, రాష్ట్రంలో పెద్ద డిమాండ్‌గా ఉన్న మరాఠా కోటా, విష యంలో మౌనంగా ఉండడాన్ని కూడా కాంగ్రెస్ నాయకులు ప్రశ్నిస్తున్నారు. శాంతి భద్రతలు, ఇటీవల జరిగిన మాజీ మంత్రి సిద్ధిఖీ దారుణ హత్య వంటివి ఎన్నికల్లో ప్రధాన అస్త్రాలుగా మారనున్నాయి. ఇక, బీజేపీ కూటమిపార్టీ.. ఇటీవల జరిగిన హరియాణా ఎన్నికల్లో సాధించిన విజయాన్నే మహారాష్ట్రలోనూ ప్రతిబించాలని భావిస్తోంది. దీంతో మహా యుద్ధం మామూలుగా ఉండబోదని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## ప్రతి పంచాయతీలో ఘనంగా పల్లె పండుగ

### అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రతి పంచాయతీ లో పల్లె పండుగ వారోత్సవాలు ఘనంగా జరుగుతున్న నేపథ్యంలో చోడవరం నియోజకవర్గం రావికమతం మండలం చీమలపాడు గ్రామ పంచాయతీలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలులో భాగంగా కోటి 12 లక్షల రూపాయల అభివృద్ధి కార్యక్రమలకు చోడవరం శాసనసభ్యులు కేఎస్ఎన్ఎస్ రాజు గారు మరియు స్థానిక కూటమి నాయకులు తో కలసి శంకుస్థాపన చేసి శిలఫలకాలను అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీ.ఎం రమేష్ గారు ఆవిష్కరించారు.గ్రామానికి విచ్చేసిన నాయకులుకు చీమలపాడు గ్రామ గిరిజనులు భారీ మేళా తాళాలు తో దారి పొడుగునా పూల మార్గం తో ఘనంగా స్వాగతం పలికారు. ఎం.పీ, ఎమ్మెల్యేలను గజమలా తో ఘనంగా సత్కరించారు. రావికమతం మండలం గిరిజన గ్రామాల ప్రజలు కూటమి ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేసి గత ప్రభుత్వం లో పాలకులు మా గ్రామలు వైపు కనీసం కన్నెత్తి చూసిన సందర్భాలు లేవు అని కూటమి నాయకులుకు తెలిపారు.చీమలపాడు పంచాయతీ మరియు జడ్ కొత్తపట్నం గ్రామ పంచాయతీల పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమలకు శిలఫలకలను ఆవిష్కరించిన అనంతరం గ్రామంలో గిరిజనులుతో ముచ్చటించి మళ్ళీ మరిన్ని కార్యక్రమల కొరకు గ్రామాన్ని సందర్శిస్తాము అని తెలియజేసారు.మండలం లో దాదాపు 8 కోట్ల 31 లక్షలు రూపాయలు పనులకు శ్రీకారం చుట్టడం జరిగింది అని ప్రాంతంను పూర్తిగా అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది అని శాసన సభ్యులు రాజు గారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు గారు , ప్రభుత్వ వివిధ శాఖల అధికారులు సిబ్బంది, ప్రజా ప్రతినిధులు మండల పార్టీ అధ్యక్షులు రాజాన కొండనాయుడు, బంటు శ్రీను, కందర్ప రమణమూర్తి, మడగల అర్జున (పాల్గుణ), బద్రి చినఅబ్బాయి తదితర టిడిపి జనసేన బిజెపి కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పెందుర్తి నియోజక వర్గం అభివృద్ధి ధ్యేయంగా పల్లె పండుగ కార్యక్రమాలు





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పెందుర్తి నియోజకవర్గం గ్రామాల అభివృద్దే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పల్లె పండుగను ఘనంగా నిర్వహిస్తుంది అని అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ అన్నారు. నియోజకవర్గం లోని సబ్బవరం మండలం గొట్టివాడ గ్రామంలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీ.ఎం రమేష్ సబ్బవరం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన కార్యక్రమాలు అనంతరం పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ , విశాఖ జిల్లా అర్బన్ అధ్యక్షులు బాబ్జితో కలిసి బి ఎస్ ఎన్ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన పల్లె పండుగ సమావేశంలో అనకాపల్లి పార్ల మెంట్ సభ్యులు సీ.ఎం రమేష్ ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం.పీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చెప్పట్టబోతున్న 'పల్లె పండుగ - పంచాయతీ వారోత్స వాలు' లో భాగంగా జిల్లా వ్యాప్తం గా అనేక అభివృద్ధి కార్యక్రమలు శ్రీకారం చుట్టడం కూటమి విజయం అని వచ్చే ఐదు యేళ్ల రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే ప్రామాణికం అని కూటమి ప్రభుత్వం లక్ష్యం అన్నారు.గత ప్రభుత్వంలో అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్రం మంజూరు చేసిన రూ.3వేల కోట్లతో ప్రభుత్వ భవనాలు కార్యాలయా లకు జగన్ వైసీపీ రంగులు వేశారు అని అటువంటి వ్యక్తి పవన్ కళ్యాణ్ లాంటి ఉన్నతమైన వ్యక్తిని విమర్శించడం నిజంగా సిగ్గుచేటు అని పేర్కొన్నారు.ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో రాష్ట్రము అభివృద్ధి దిశగా అడుగు లు వేయాలి అనే ఆలోచనతో కూటమి కలయిక సాధ్యం అయ్యింది అని అదేవిధంగా ప్రమాణ స్వీకారం నుండి నేటి వరకు పవన్ కళ్యాణ్ గారు పంచాయతీ రాజ్ వ్యవస్థ లో రికార్డులు సృష్టించారు అని ప్రశంశలు కురిపించారు.ఎన్నికల సమయంలో చెప్పినట్లుగా పెందుర్తి నియోజకవర్గం లో అన్నీ అభివృద్ధి కార్యక్రమలు పూర్తి చేయడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.అదేవిధంగా ఎంపీ నిధులు ద్వారా మరియు జలశక్తీ పథకం కింద అన్నీ గ్రామాల్లో పాఠశాలలో మంచి నీటి ప్లాంట్ లు ఏర్పాటుచేస్తామని, బస్ షెల్టర్ నిర్మాణం కుడా పూర్తి చేస్తాము అని తెలిపారు.దేశవ్యాప్తంగా లక్ష కోట్లతో రైల్వే ప్రాజెక్ట్ పనులు జరుగుతున్నట్లు అదేవిధంగా మూడు లైన్లుగా ఉన్న విశాఖ చెన్నై రైల్వే ట్రాక్ను నాలుగు లైన్లుగా మార్పు చేస్తున్నట్లు మరియు అన్ని రైల్వే స్టేషన్లను ఆధునికరిస్తున్నట్లు తెలిపారు.త్వరలోనే విశాఖ రైల్వే జోను భూమి పూజ చేస్తామని పేర్కొన్నారు.కార్యక్రమం లో కూటమి నాయకులు ప్రభుత్వ అధికారులు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుర్లలో డయేరియా అదుపులో ఉంది



విజయనగరం: గుర్లలో డయేరియా అదుపులో ఉందని, వదంతులను నమ్మవద్దని , ఈ విషయం లో ఏ ఒక్కరూ ఆందోళన చెందవలసిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేడ్కర్ తెలిపారు. అతిసారం తో బాధపడుతున్న వారి కోసం మెడికల్ కాంప్ ను ఏర్పాటు చేసి వైద్యం అందిస్తున్నామని తెలిపారు. పూర్తిగా కోలుకున్న తర్వాతనే వారిని ఇంటికి పంపడం జరుగుతుందని తెలిపారు. మొదటి రోజున విరేచనాలు తగ్గిన వారు ఇళ్ళకు వెళ్ళడం తో వారు వినియోగించిన టాయిలెట్లను వారి కుటుంబ సభ్యులు వినియోగించడం వలన మిగిలిన వారికి సోకినట్లు గుర్తించడం జరిగిందని పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ గుర్ల లో పర్యటించి అతిసారం తో బాధపడుతున్న వారిని, వారి కుటుంబ సభ్యులని పరామర్శించి, కారణాల పై ఆరా తీసారు. పండగ పూట చేపలు, మాంసం కూర తినడం వలన కూడా వాంతులు, విరేచనాలు ఎక్కువైనట్లు బాధితులు కలెక్టర్ కు తెలిపారు. గుర్లలో సంభవించిన మరణాల పై కలెక్టర్ ఆరా తీయగా మరణించిన నలుగురు కిడ్నీ సమస్య, గుండె జబ్బు తదితర వేర్వేరు కారణాలతో మరణించినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. అధికారులతో మాట్లాడుతూ వాస్తవ పరిస్థితుల పై వెంటనే నివేదిక నివ్వాలని ఆదేశించారు. ఆర్.డబ్ల్యు. ఎస్.ఈ ఉమా శంకర్ మాట్లాడుతూ బోరు బావుల నీటి శాంపిల్స్ ను పరీక్షించామని , 5 ప్రైవేటు బోరు బావుల నీరు కలుషితంగా ఉందని వివరించారు. వెంటనే వాటిని సీజ్ చేయాలనీ, ఇంటింటికి క్లోరినేటెడ్ నీటిని సరఫరా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా పరిషత్ స్కూల్ లో మెడికల్ కాంప్ ఏర్పాటు చేసి వైద్యం అందించాలని, పూర్తిగా కోలుకునే వరకు ఇంటికి పంపవద్దని డి.ఎం.హెచ్ ఓ కు ఆదేశించారు. ప్రతి ఇంటికీ వెళ్లి బ్లీచింగ్, స్ప్రే చేయాలనీ కేసు లు పెరగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ప్రధానంగా ప్రజలందరికి అవగాహన కలిగించి అప్రమతంగా ఉండేలా చూడాలని డి.పి.ఓ కు ఆదేశించారు. సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కలెక్టర్ వెంట ఆర్.డబ్ల్యూ. ఎస్. ఎస్.ఈ ఉమా శంకర్, డి.ఎం.హెచ్.ఓ డా.భాస్కర రావు, డి.పి.ఓ వెంకటేశ్వర రావు, ఆర్.డి.ఓ సత్య వాణి పాల్గొన్నారు, తహసిల్దార్ ఆదిలక్ష్మి, వైద్యాధికారులు, సానిటరీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన బుద్ధ,పీలా



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు అనకాపల్లి మండలంలోని, కోడూరు, గోపాల పురం, గొలగాం, అక్కిరెడ్డి పాలెం, మారేడుపూడి గ్రామాలలో మంజూరు చేసిన రోడ్లు, కాలువుల నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమాలలో మాజీ శాసనమండలి సభ్యులు, రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్,అనకాపల్లి నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ పాల్గొని పలు అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.ఈ సంధర్భంగా కోడూరు గ్రామంలో 25 లక్షలతో, గోపాలపురం గ్రామంలో 10 లక్షలతో, గొలగాం గ్రామంలో 50 లక్షలతో, అక్కిరెడ్డిపాలెం గ్రామంలో 50 లక్షలతో, మారేడుపూడి గ్రామంలో 10 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్లకు ఆయన శంకుస్థాపన చేశారు.అంతకుముందు కూటమి నాయకులు తారకరామ కాలనీలో స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా 4వేల కోట్లతో 30వేలకు పైగా అభివృద్ధి పనులను మంజూరు చేసిన ఘనత ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు , ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ దే అనీ అన్నారు.ఎన్నికలలో ఇచ్చిన హామీలలో భాగంగా ఏడాదిలోపే నియోజకవర్గంలో ఇంటింటికి మంచి నీటి కుళాయిలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపి రాష్ట్ర కార్యదర్శి కొట్ని బాలాజీ వారితో పాటు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు, అధికారులు పాల్గొన్నారు.

# వికలాంగులకు అవకాశాల కల్పనపై ప్రభుత్వ, ప్రైవేటు రంగాలు దృష్టి పెట్టాలి






న్యూఢిల్లీ : నలభై శాతం వైకల్యం ఉన్నంత మాత్రాన ఆ అభ్యర్థిని ఎంబిబిఎస్‌లో అడ్మిషన్ పొందకుండా అడ్డుకోలేమని సుప్రీంకోర్టు వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా వికలాంగ అభ్యర్థులను అనర్హులుగా చేయడానికో లేదా వారి విద్యా లక్ష్యాలకు ఆటంకం కలిగించే మార్గాలను వెతకడం కంటే.. వారికి ఎలా సదుపాయం కల్పించాలి, అవకాశాలను ఎలా అందించాలనే దానిపై ప్రైవేట్ రంగం, నియంత్రణ సంస్థలు, ప్రభుత్వం దృష్టి సారించాలని సుప్రీంకోర్టు నొక్కి చెప్పింది. వికలాంగుల అసెస్‌మెంట్ బోర్డులు కేవలం వైకల్యం శాతాన్ని తనిఖీ చేసే 'మోనోటనస్ ఆటోమేషన్స్'గా పనిచేయకూడదని జస్టిస్ బిఆర్ గవాయి, జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ కెవి విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ సందర్భంగాకోర్సు పూర్తి చేసే అభ్యర్థి సామర్థ్యానికి వైకల్యం ఆటంకం కలిగిస్తుందో లేదో నిర్ణయించడం వికలాంగ అసెస్‌మెంట్ బోర్డులు పాత్ర అని, వాటికి సంబంధించి బోర్డులు సానుకూలంగా నమోదు చేయాలని కోర్టు పేర్కొంది. అభ్యర్థి అనర్హుడని బోర్డు నిర్ధారించినట్లయితే.. బోర్డు తీసుకున్న నిర్ణయానికి గల కారణాలను తప్పక అందించాల్సి ఉంటుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

కాగా, నేషనల్ మెడికల్ కమిషన్ సవరించిన నిబంధనలను రూపొందించే అంశం పెండింగ్‌లో ఉంది. జనవరి 25, 2024 నాటి సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వశాఖ వికలాంగ అసెస్‌మెంట్ బోర్డులు పేర్కొన్న సూత్రాలను తప్పనిసరిగా పరిగణించాలి. మంత్రిత్వశాఖ కమ్యూనికేషన్ సహాయక సాంకేతికతలో పురోగతిని చేర్చడం, నిబంధనలు వికలాంగుల హక్కుల చట్టం లక్ష్యాలకు అనుగుణంగా ఉండేలా చూడాల్సిన అవసరాన్ని సుప్రీంకోర్టు నొక్కి చెప్పింది.

వికలాంగ అసెస్‌మెంట్ బోర్డుల ప్రతికూల అభిప్రాయాలను న్యాయ సమీక్ష ద్వారా సవాల్ చేయవచ్చని సుప్రీంకోర్టు పేర్కొంది. స్వతంత్ర అభిప్రాయాల కోసం న్యాయస్థానాలు అటువంటి కేసులను ప్రధాన వైద్య సంస్థలకు సూచించవలసి ఉంటుందని సుప్రీం అభిప్రాయపడింది.

లాంగ్వేజ్ డిసేబులిటీ 44-45 శాతం ఉన్న అభ్యర్థి దాఖలు చేసిన అప్పీల్‌ను కోర్టు అనుమతించింది. అభ్యర్థి వికలాంగుల కేటగిరి కింద ఎంబిబిస్ అడ్మిషన్ కోరాడు. కానీ బెంచ్‌మార్క్ వైకల్యం ఉన్నందున 1997 గ్రాడ్యుయేట్ మెడికల్ రెగ్యులేషన్ 2019లో సవరించిన నిబంధనల ఆధారంగా ఆ అభ్యర్థి అడ్మిషన్ నిరాకరించడమైంది. గ్రాడ్యుయేట్ మెడికల్ రెగ్యులేషన్ నిబంధన 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ వైకల్యం ఉన్న అభ్యర్థులను ఎంబిబిఎస్ కోర్సును అభ్యసించకుండా నిరోధిస్తోంది.

వికలాంగుల హక్కుల చట్టం 2016 అనేది వైకల్యాలున్న వ్యక్తుల హక్కులపై ఐక్యరాజ్యసమితి కన్వెన్షన్ నిర్దేశించిన సూత్రాలను అమలు చేయడానికి రూపొందిందని అత్యున్నత ధర్మాసనం తెలిపింది. ఈ చట్టం వ్యక్తిగత స్వయంప్రతిపత్తి పట్ల గౌరవం, వివక్ష రహితం, సమాజంలో పూర్తి భాగస్వామ్యం, అవకాశం వంటి వాటిని నొక్కి చెబుతుందని సుప్రీంకోర్టు పేర్కొంది.

ఈ కేసు విచారణలో రాజ్యాంగంలోని ఆర్టికల్ 41ని కోర్టు ప్రస్తావించింది. ఇది వికలాంగులకు విద్యా హక్కును పొందేందుకు సమర్థవంతమైన నిబంధనలను రూపొందించాలని సుప్రీంకోర్టు రాష్ట్రాన్ని ఆదేశించింది. ఈ వికలాంగుల చట్టంలోని 2(ఎం), ఆ(ఆర్, 2(వై), 3, మరియు 32 సెక్షన్‌లు వికలాంగులకు ఉన్నత విద్యా సంస్థల్లో సీట్ల రిజర్వేషన్లను అందిస్తుంది. గ్రాడ్యుయేషన్ మెడికల్ రెగ్యులేషన్ 2019లో సవరణల్లో చేర్చిన హెచ్-1 అనుబంధం 40 శాతం కంటే తక్కువ వైకల్యం ఉన్న అభ్యర్థులు రిజర్వేషన్లకు దూరం చేసిందని సుప్రీంకోర్టు మండిపడింది. అయితే మంగళవారం మౌలానా ఆజాద్ మెడికల్ కాలేజీ నివేదిక ఆధారంగా సెప్టెంబర్ 18, 2024 నాటి ఉత్తర్వులకు సుప్రీంకోర్టు వివరణ ఇచ్చింది.

వికలాంగులకు అవకాశం కల్పిస్తే అవరోధాలను దాటి విజయాలను అందుకుంటారు. అందుకు హెూమర్, మిల్టన్, మొజార్ట్, బీథోవెన్ వంటి చారిత్రక వ్యక్తులతోపాటు భరతనాట్య నర్తకి సుధా చంద్రన్, ఎవరెస్ట్ పర్వతారోహకు రాలు అరుణిమా సిన్హా, క్రీడాకారుడు హెచ్. బోనిఫేస్ ప్రభు వంటి వ్యక్తులే సాక్ష్యమని కోర్టు ప్రస్తావించింది.

# పల్లె పండగ వారోత్సవాలు... గ్రామాల సమస్యల పరిష్కారానికి సోపానాలు



చింతపల్లి, (విశాఖ సమాచారమ్): పల్లె పండగ వారోత్సవాలు గ్రామాలలో సమస్యలు పరిష్కారానికి సోపానాలని కిటుముల సర్పంచ్ గేమ్మెల రమణమ్మ అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండగ వారోత్సవాలలో భాగంగా కిటుముల పంచాయతీ లోని భీముని శత్రు గ్రామంలో సచివాలయ సిబ్బంది ఏర్పాటుచేసిన పల్లె పండగ వారోత్సవాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె ముందుగా నీటి తటాకానికి (చిన్న చెరువు) సంబంధించి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో అవసరమైన పనులకు సంబంధించి తీర్మానాలు చేసుకోవడం దగ్గర నుంచి పనులకు భూమి పూజ, శంకుస్థాపనలు చేసుకుని గ్రామాలను అభివృద్ధి పరచుకునే విధంగా పంచాయతీలకు అధికారాలు ఇవ్వడం అభినందనీయం అన్నారు. ఇటువంటి కార్యక్రమాలతో పంచాయతీలోని గ్రామాలలో నెలకొన్న సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఈ సందర్భంగా ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కోన శివ, వార్డు సభ్యులు గడుతూరి రాధాకృష్ణ, మరియమ్మ, వైకాపా సీనియర్ నాయకుడు, ట్రైకార్ మాజీ డైరెక్టర్ సుర్ల లోవరాజు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు లోచల సత్యనారాయణ, ఎన్డీఏ కూటమి పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కసింకోట మండలం ఉగ్గిన పాలెం పల్లె పండగ లో పాల్గొన్న నాగ జగదీష్



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పల్లె పండగ వారోత్సవాలు భాగంగా కసింకోట మండలంలో జమాదులపాలెం, ఉగ్గినపాలెం, పరవాడపాలెం, తాళ్లపాలెం గ్రామాల్లో ఉపాధి హామీ పథకం నిధులు 98 లక్షల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలకు రోడ్లు కాలువలకు మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు విస్తృతంగా గ్రామాల్లో పర్యటించి శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగ జగదీష్ మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కసింకోట మండలంలో ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలుచేసి ఉన్నామని,అయితే జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారాధ్యంలో 4,500 కోట్లు గ్రామాల అభివృద్ధికి పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నాయకత్వంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని ముఖ్యంగా గ్రామాల్లో రోడ్లు సౌకర్యం లేక, మురుగునీరు ప్రవాహం రోడ్లపై పారడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారని వీటిని అధిగమించడానికి ఈరోజు సిమెంట్ రోడ్లు కాలువలకు శంకుస్థాపనలు చేసి డిసెంబర్ నాటికి పనులు పూర్తి చేయాలని లక్ష్యం పెట్టుకొని ముందుకు వెళ్తున్నామని నాగ జగదీష్ అన్నారు. స్పెషల్ ఆఫీసర్ రోజా రాణి మాట్లాడుతూ ఉపాధి కల్పనలో ఎక్కువ సంఖ్యలో మహిళలు పాల్గొనే విధంగా నాయకులు చర్యలు తీసుకోవాలని, మా శాఖకు పవన్ కళ్యాణ్ ఉండడం వల్ల నిధులకు కొరత లేదని రోజా రాణి అన్నారు. పరవాడపాలెంలో 7.70 లక్షలతో సిమెంట్ రోడ్లు కాలువలు తాళ్లపాలెంలో 47 లక్షలతో సిమెంట్ రోడ్లు ఉగ్గిని పాలెం లో పది లక్షలతో సిమెంట్ రోడ్లు కాలువలు జమాదులపాలెంలో 26 లక్షల సిమెంట్ రోడ్లు కు నిధులు మంజూరు చేశారని నాగ జగదీష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు ఉగ్గిన రమణమూర్తి గొంతిన శ్రీనివాసరావు కాయల మురళి కర్రీ సత్యనారాయణ కలగా సోమేశ్వరరావు ఓమ్మి సత్యనారాయణ మొల్లి రమణ జనసేన నాయకులు బీశెట్టి సుధా బర్నికాన రాము మంగ ఈశ్వరరావు కసిరెడ్డి శ్రీను లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు స్టాపర్ బోర్డ్స్ , సైన్ బోర్డులను ప్రారంభించిన ఎస్పీ దీపిక







అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి ట్రాఫిక్ పోలీసులకు అనకాపల్లి పట్నంకు చెందిన ఎస్.ఆర్. షాపింగ్ మాల్ బహూకరించిన స్టాపర్ బోర్డులు మరియు ప్రజలకు అవగాహన కల్పించేందుకు సైన్ బోర్డులను అందజేసి నందుకు జిల్లా ఎస్పీ దీపిక ఈ సందర్భంగా అభినందించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అనకాపల్లి పట్టణంలో రహదారి భద్రతను మెరుగుపరచడానికి ప్రమాదలు నివారించడానికి అనకాపల్లి పట్నంలోని ముఖ్య కూడళ్ళు వద్ద స్టాపర్ బోర్డులు, సైన్ బోర్డులను ఏర్పాటు చేయడం ద్వారా రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చని, అలాగే ట్రాఫిక్ క్రమబద్దీకరణ చేయవచ్చని, ట్రాఫిక్ భద్రతను దృష్టిలో పెట్టుకుని ట్రాఫిక్ పోలీసులకు అందజేయడం అభినందనీయమని జిల్లా ఎస్పీ ఎం.దీపిక ., తెలిపారుఈ కార్యక్రమంలో అనకాపల్లి సబ్ డివిజన్ ఇంచార్జ్ డీఎస్పీ బి.అప్పారావు, అనకాపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, ఎస్.బి ఇన్స్పెక్టర్ బాల సూర్యరావు, అనకాపల్లి టౌన్ ఎస్.హెచ్.ఓ టీ.వీ.విజయ్ కుమార్, అనకాపల్లి రూరల్ సీఐ అశోక్ కుమార్, సోషల్ మీడియా ఇన్స్పెక్టర్ వినోద్ బాబు, అనకాపల్లి ట్రాఫిక్ ఎస్సై శేఖరం తదితరులు పాల్గొన్నారు.

# చేతివృత్తులకు పూర్వ వైభవం

## ప్రధాని విశ్వకర్మ యోజన శిక్షణ తరగతుల్లో భీమిలి ఎమ్మెల్యే గంటా



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): చేతివృత్తుల వారికి పూర్వ వైభవం తీసుకురావడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా ఉంటాయని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఆనందపురం ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం జరిగిన ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం అవగాహన, శిక్షణ తరగతులకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కమ్మరి, కుమ్మరి, వడ్రంగి తదితర 18 రకాల చేతి వృత్తుల వారికి ఆర్థిక స్వావలంబన కలిగించేలా శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం ప్రభుత్వం రూ.1 లక్ష నుంచి రూ.3 లక్షల వరకూ రుణ సదుపాయం కల్పిస్తోందని వివరించారు. ఎంత గొప్ప వస్తువైనా సరైన మార్కెటింగ్ లేకపోతే తయారీదారుడు నష్టపోతాడని, అలాంటి కీలకమైన బాధ్యతను ప్రభుత్వమే తీసుకోవడం ప్రశంసనీయమన్నారు. డిజిటల్ చెల్లింపుల వల్ల వ్యాపార పరిధి మరింత విస్తృతమవుతుందని చెప్పారు. ఈ పథకం గురించి చేతివృత్తుల వారికి తెలియజేసే ప్రచార బాధ్యతను పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తీసుకుని విజయవంతం చేయాలని కోరారు. భీమిలిలోని భీమిలి రూరల్, ఆనందపురం, పద్మనాభం మండలాలు సహా పెందుర్తి నియోజకవర్గంలోని పెందుర్తి మండలంతో కలిపి 10 వేల మందిని గుర్తించగా 2 వేల మందిని ఈ పథకానికి ఎంపిక చేశారని తెలిపారు. దేశాన్ని అగ్రరాజ్యాల సరసన నిలబెడుతున్న ప్రధాని మోడీ, అపారమైన పాలనా అనుభవం గల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుల నాయకత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజనా పథకం బ్రోచర్ ను గంటా విడుదల చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కోరాడ రాజబాబు, రామానాయుడు, ఎంపీపీ మజ్జి శారద, బి.ఆర్.బి.నాయుడు, రాజు, తాట్రాజు అప్పారావు, భీమిలి ఎంపీడీఓ హనుమంతరావు, ఆనందపురం ఈఓఆర్డీ సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# లైంగిక వేధింపులపై అవగాహన సదస్సు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్థానిక సమత కళాశాలలో కార్యాలయాల్లో లైంగిక వేధింపులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ హేమ యడవల్లి గారు (ఎంటర్ ప్రీమియర్ హెచ్ఆర్ కన్సల్టెంట్ లీడర్షిప్ కోచ్) కార్యక్రమాన్ని ప్రారంభించారు. హేమ మాట్లాడుతూ ప్రతి కార్యాలయంలో తప్పనిసరిగా లైంగిక వేధింపుల ఫిర్యాదులను పరిశీలించే అంతర్గత ఫిర్యాదుల కమిటీని ఏర్పాటు చేయాలి. మీరు ICCకి ఫిర్యాదు చేయాలనుకుంటే, మీరు ఎదుర్కొన్న లైంగిక వేధింపుల యొక్క చివరి సందర్భంలో మూడు నెలల్లోపు చేయాలి. మీరు మీ ఫిర్యాదు యొక్క ఆరు కాపీలు, సహాయక పత్రాలు మరియు మీ సాక్షుల పేర్లు మరియు చిరునామాలను తప్పనిసరిగా సమర్పించాలి. దయచేసి ICC నిర్వహించే మూడు వరుస విచారణలను మీరు కోల్పోకుండా జాగ్రత్త వహించండి, అది మీ ఫిర్యాదును ముగించే అవకాశం ఉంది. అలాగే, ప్రొసీడింగ్స్‌లోకి న్యాయవాదిని తీసుకురావడానికి మీకు అనుమతి లేదని గమనించండని తెలియజేశారు. అనంతరం కళాశాల డీన్ అండ్ కరస్పాండెంట్ ప్రొఫెసర్ ఎస్. విజయ రవీంద్ర మాట్లాడుతూ మిమ్మల్ని వేధించేవారిపై మీ ఫిర్యాదు రుజువైతే, మీరు అతని/ఆమె నుండి పరిహారం పొందేందుకు అర్హులు. మీరు అనుభవించిన మానసిక క్షోభ, వేధింపుల కారణంగా వృత్తిపరమైన అవకాశాలను కోల్పోవడం, మీ ఆర్థిక స్థితి మొదలైన కొన్ని అంశాల ఆధారంగా పరిహారం మొత్తం నిర్ణయించబడుతుంది అని తెలియజేశారు. తర్వాత కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి శ్రీనివాసరావు మాట్లాడుతూ ICC మీ వేధించే వ్యక్తిని అనేక రకాలుగా శిక్షించాలని నిర్ణయించ వచ్చని, ఉదాహరణకు: అతన్ని వేరే కార్యాలయానికి బదిలీ చేయడం, అతని పెంపు/ప్రమోషన్‌ను నిలిపివేయడం, అతని జీతం తీసివేయడం, మీకు ద్రవ్య పరిహారం చెల్లించడం, అతని ఉద్యోగాన్ని రద్దు చేయడం. చట్టం ప్రకారం, 10 మంది కంటే ఎక్కువ మంది ఉద్యోగులు ఉన్న అన్ని కార్యాలయాలు అంతర్గత ఫిర్యాదుల కమిటీని ఏర్పాటు చేయడం మరియు కార్యాలయంలో లైంగిక వేధింపులపై ఉద్యోగులకు అవగాహన కల్పించేందుకు లైంగిక వేధింపుల శిక్షణలను నిర్వహించడం తప్పనిసరి. మహిళలందరూ గౌరవంగా మరియు ఎలాంటి వేధింపులకు గురికాకుండా జీవించడానికి చట్టం రక్షణకు హామీ ఇస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# పోర్టు హాస్పిటల్ ప్రైవేటుపరం చేయాలని, ప్రీ బిడ్డింగ్ సమావేశం రద్దు చేయాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సిఐటియు ఆల్ ఇండియా ఫెడరేషన్ కార్యదర్శి బి జగన్, హెచ్ఎంఎస్ నాయకులు మంగయ్య నాయుడు మాట్లాడారు.

పోర్టు హాస్పటల్ ప్రైవేటీకరణ ఆపాలని , సొంత నిధులతో అభివృద్ధి చేయాలని,గతంలో పోర్టు లో వచ్చిన లాభాలతో పోర్ట్ ఏర్పడిన తర్వాత 50 ఏళ్ల అయిన సందర్భంగా గోల్డెన్ జూబ్లీ హాస్పిటల్ ఏర్పడింది. హాస్పటల్ ఏర్పాటులో కార్మికుల యొక్క రక్తపుబొట్లు ఉన్నాయి. 40 వేల మంది ఆరోగ్యాలనుప్రైవేట్ వాళ్లకి ఇవ్వాలన్న బిజెపి విధానం చాలా దుర్మార్గం. పోర్ట్ ఏర్పడి నుంచి ఈరోజు వరకు లాభాల నడుస్తుంది, వేల ఎకరాల భూముంది రిజర్వ్ ఫండ్స్ ఉన్నాయి. అయినా ప్రైవేటు వరకు ఇవ్వడం దుర్మార్గం. ఇప్పటికైనా యాజమాన్యం ప్రైవేటు వారికి ఇవ్వాలని ఆలోచన విరమించుకోవాలి, లేని పక్షంలో జిల్లాలో ఉండే కార్మిక ప్రజాసంఘాలు రాజకీయ పార్టీలు కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం. అవసరమైతే పోర్టు చైర్మన్ గారు ఆఫీస్ ని ముట్టడిస్తాం. మా ధర్నా పిలుపు ఇవ్వడంతో యాజమాన్యం వెంట వెంటనే ఈరోజు 12 గంటలకే అఖిలపక్ష కార్మిక సంఘాలతో సమావేశం పెట్టడం ధర్నా జరగకుండా చేయాలని కుట్ర పన్నింది. అయినా కార్మికులు ఈ ధర్నాలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె.సత్యనారయణ, జె.నత్యనారయణ,బి.లక్మణరావు, సాంబమూర్తి, రామలింగేశ్వర రావు, లక్ష్మణ్ శంకర్రావు, ఏఐటియుసి నాయకులు శంకరన్, రమణ బాబు హెచ్ఎంఎస్ నాయకులు అంజి ఐఎన్టియుసి నాయకులు చందు సి ఎఫ్ టి యు నాయకులు మూర్తి బిఎంఎస్ నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.

యాజమాన్యం నిర్వహించిన సమావేశంలో అఖిలపక్ష కార్మిక సంఘాలు నాయకులు పాల్గొని హాస్పిటల్ ప్రైవేటుపరం చేయొద్దు, స్వాంతనిధులతో అభివృద్ధి చేయాలి అని చెప్పడం జరిగింది.

# పీఎం విశ్వకర్మ యోజన పథకం పై అవగాహన సదస్సు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** బుధవారం జోన్ -4 కార్యాలయంలో పీఎం విశ్వకర్మ యోజన పథకం పై అవగాహన కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ సాంప్రదాయ వృత్తులు నిర్వహించే వారికి చేయూతనిచ్చి , ప్రోత్సాహం అందిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ధన్యవాదాలు తెలిపారు. కుల, మత బేధాలు లేకుండా 19 వృత్తులు వారికి సహకారం అందిస్తున్న పథకం ద్వారా లబ్ధి చేకూరే పథకం అని అన్నారు. 5 నుంచి 7 రోజులు శిక్షణ అందజేస్తూ, 500 రూపాయలు శిక్షణ సమయంలో అనజేస్తారని తెలిపారు. 15 వేలు టూల్ కిట్, 5 శాతం వడ్డీతో మొదటి విడత లక్ష, రెండవ విడత 2 లక్షలు అందజేస్తున్న అంశాన్ని వివరించారు. కార్యక్రమంలో టిడిపి సౌత్ ఇన్చార్జి సుధాకర్, జనసేన సౌత్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ ప్రసాద్ రెడ్డి, కార్పొరేటర్ నరసింహాచారి, కూటమి శ్రేణులు గాయత్రి, రూప, మహేష్, జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# శిలా ఫలకాలు వేసిన పనులన్నీ పూర్తి చేసే బాధ్యత తీసుకుంటా



**విజయనగరం:** ఉపాధి హామీ నిధులతో పల్లె పండుగ కార్యక్రమం క్రింద నియోజక వర్గం లో శిలా ఫలకాలు వేసిన పనులన్నిటినీ పూర్తి చేసే బాధ్యత తీసుకుంటానని నెల్లిమర్ల శాసన సభ్యులు నాగ మాధవి తెలిపారు. ఈ పనులను ప్రజలు కూడా పర్యవేక్షించాలని, ఎక్కడా అవినీతి లేకుండా వేగంగా జరిగేలా చూడాలని తెలిపారు. బుధవారం ఆమె నెల్లిమర్ల నియోజకవర్గం డెంకాడ మండలం పెద తాడివాడ గ్రామం లో పల్లె పండగ కార్యక్రమం క్రింద గుర్తించిన పనులకు శంకుస్థాపన చేసారు. అనంతరం ఎం.ఎల్.ఏ మాట్లాడుతూ నియోజక వర్గం లో 24 కోట్ల రూపాయలతో 682 పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. పెద తాడివాడ కు వచ్చే సరికి 5 పనులను 96 లక్షలతో చేపడుతున్నట్లు తెలిపారు. నియోజక వర్గం లో నీటి సమస్య ఉన్నట్లు తమ దృష్టి కి వచ్చిందని, 24 గంటలు రక్షిత తాగు నీరు అందించడానికి కృషి చేస్తానని, తెలిపారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలని, ఆరోగ్యంగా ఉండాలని, ప్రతి పల్లె అందంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భావిస్తున్నారని, వారి ఆశయాలకు తగ్గట్టుగా గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు జరిగేలా చూస్తామని తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ క్రింద శిక్షణలు ఇచ్చి, ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని అన్నారు.

జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ మాట్లాడుతూ ఈ నెల 14 నుండి 20 వరకు పల్లె పండుగ నిర్వహిస్తున్నామని, జిల్లాలో 182 కోట్ల తో 2,705 పనులు చేపదుతున్నామని, అందులో ఎక్కువ భాగం నెల్లిమర్ల నియోజకవర్గానికి చెందినవే ఉన్నాయని తెలిపారు. పల్లె పండగ లో శంకుస్థాపనలు చేసిన పనులను సంక్రాంతి లోపల పూర్తి చేసి సంక్రాంతికి ప్రారంభించేలా చూస్తామని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి సమిష్టిగా పని చేసి మౌలిక వసతులు కల్పించుకోవాలని అన్నారు. త్రాగు నీటి సమస్య పై స్పందిస్తూ ఎక్కడెక్కడ సమస్యలున్నాయో రాసి ఇవ్వాలని, అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమం లో ఎం.పి.పి వాసుదేవ రావు,ఎక్స్ ఎం.పి.పి కందిచంద్ర శేఖర్, ఎం.పి.టిసి లు రమేష్, జగన్నాధ రావు, డ్వామా పి.డి. సందీప్ మండల ప్రత్యేకాధికారి , ఎం.పి.డి.ఓ భవాని, తహసిల్దార్ పద్మావతి, జనసేన పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దుర్గమ్మ కరుణా, కటాక్షంతోనే ఈ స్థాయికి వచ్చాను!



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** తల్లిదండ్రుల దీవెనలతో ఉన్నత ఉద్యోగం సాధించినప్పటికీ ఈ స్థాయికి ఎదగడానికి శ్రీ కనకదుర్గమ్మ కటాక్షమేనని మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. 104 లోగల వైజాగ్ డిఫెన్స్ అకాడమీ, రామబాణం కళాశాల ప్రాంగణంలో శ్రీదేవి శరన్నవరాత్రుల ముగింపు, ఊరేగింపు ఉత్సవం ఘనంగా నిర్వహించారు. 9 రోజుల ప్రత్యేక పూజలతో పాటు, నిత్య హెూమం వైభవంగా జరిగింది. వాసుపల్లి గణేష్ కుమార్, ఉషా రాణి దంపతులు, కుమారుడు సూర్య, సౌందర్య రాశి, దంపతులు, అలాగే వాసుపల్లి మాతృమూర్తి అమ్మాజీ చిన్న కుమారుడు సాకేత్, కళాశాల సిబ్బంది అందరూ బుధవారం ఉదయం జరిగిన హెూమంలో పాల్గొన్నారు. శ్రీ కనకదుర్గమ్మ ను ఆరాదిస్తూ ధూప దీప నైవేద్యాలతో పాటు అనేక రకాల పళ్ళు, ఫలహారాలు, వివిధ రకాల స్వీట్లు అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. అనంతరం పూజలో పాల్గొన్న వారందరికీ అన్న ప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ ఐదు ప్రాంతాలలో ఐదు కళాశాలాలు, 5వేల మంది సిబ్బంది, వేలాది మంది విద్యార్థులు, 11,500 తమ కళాశాల నుండి కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు డిఫెన్స్, నేవి, ఆర్మీ, తదితర సంస్థల్లో ఉన్నత ఉద్యోగాలు సాధించి, వైజాగ్ డిఫెన్స్ అకాడమీ రామబాణం లాంటి విజయవంతమైన కళాశాలలో నడుస్తున్నాయంటే ఆ దుర్గమ్మ ఆశీస్సులతోనే అన్నారు. 30 ఏళ్లగా దసరా ఉత్సవాలు చేస్తూ అమ్మవారిని క్రమం తప్పకుండా ఆరాధిస్తున్నామన్నారు. తనని రెండుసార్లు ఎమ్మెల్యేగా దీవించిన దక్షిణ ప్రజలు ఏప్పుడూ సుఖ సంతోషాలతో అమ్మవారి కరుణ కటాక్షం ఉండాలన్నారు. ఇప్పటికీ తనని ఎమ్మెల్యే గా అనుకుని, వివిధ సమస్యలు సాయం కోసం వస్తున్నారన్నారు. ఎక్కడికి వెళ్లినా ఎమ్మెల్యే గానే చూస్తున్న తన దక్షణ ప్రజలకు, ఆంధ్ర రాష్ట్ర ప్రజలు సీఎంగా కోరుకుంటున్న జగనన్న 2025 జమిలి ఎలక్షన్లో అత్యధిక సీట్లతో ముఖ్యమంత్రి కాబోతున్నారని అమ్మవారి పాదాలు ముద్దాడి చెబుతున్నానని స్పష్టం చేశారు. వంద రోజులు గడిచిన ప్రజలకు ఏమి చేయలేని కూటమి ప్రభుత్వం రూపాయి అవినీతి లేకుండా ప్రజలకు ఎన్నో పథకాలు నేరుగా వారి అకౌంట్ల లోకి చెరవేసి ఆదుకున్న జగనన్న పై దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికీ ప్రజలు జగనన్న ఉంటే వారి పిల్లలకు అమ్మ ఒడి, అక్క చెల్లెమ్మలకు ఆసరా, ఆటో కార్మికులకు అండగా 10,000 వివిధ వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందుకునే వాళ్లమని వారే చెబుతున్నారన్నారు. జగనన్న ముఖ్యమంత్రిగా ఉంటే బుడమేరు వరద బాధితులకు మూడవ రోజే ఒక్కొక్క ఇంటికి లక్ష రూపాయలు అందేవని వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. ఏదేమైనా కనకదుర్గమ్మ ఆశీస్సులతో మళ్లీ ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు మంచి జరగాలని వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో 37వ వార్డు కార్పొరేటర్ చెన్నా జానకిరామ్, వార్డ్ ప్రెసిడెంట్లు కనక రెడ్డి, పీతల వాసు,లండ రమణ, దశమంతుల మాణిక్యాలరావు,ముజీబ్ ఖాన్, సకల భక్తుల ప్రసాద్ అమ్మాజీ,వద్దది దిలీప్, కోన శంకర్,భాను,గనగళ్ల రామరాజు, చింతుకాయల వాసు, కళాశాల సిబ్బంది, దక్షిణ వైసీపీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఐఎస్ఎల్ 2024-25: చెన్నైయిన్ ఎఫ్‌సి నార్త్‌ఈస్ట్ యునైటెడ్ ఎఫ్‌సికి వ్యతిరేకంగా సాగడం లక్ష్యం



**గౌహతి, (విశాఖ సమాచారమ్):** గురువారం నార్త్ ఈస్ట్ యునైటెడ్ ఎఫ్‌సితో జరిగిన ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్) 2024-25 సీజన్‌లో చెన్నైయిన్ ఎఫ్‌సి తమ అజేయ ప్రారంభాన్ని కొనసాగించాలని చూస్తోంది, ఇరు జట్లు గురువారం ఇందిరా గాంధీ అథ్లెటిక్ స్టేడియంలో తలపడనున్నాయి. గౌహతి.

సిఎఫ్‌సి ఈ సీజన్‌లో వారి మొదటి మూడు మ్యాచ్‌లలో రెండింటికి రోడ్డెక్కింది. వారి మూడవ ఎవే మ్యాచ్‌కు ముందు మీడియాతో మాట్లాడుతూ, చెన్నైయిన్ ప్రధాన కోచ్ ఓవెన్ కోయిల్ నార్త్ ఈస్ట్ యునైటెడ్‌ను ప్రశంసించాడు, అయితే అతని జట్టు మరింత వైద్యపరంగా ఉండవలసిన అవసరాన్ని హైలైట్ చేశాడు.

"మీ దగ్గర ఉన్నది రెండు చాలా మంచి జట్లు" అని కోయిల్ మీడియాతో అన్నారు.

"అటాక్ మైండెడ్ రెండు జట్లు, కఠినమైన గేమ్‌ను గెలవడానికి అన్ని విధాలుగా వెళ్తున్నాయి. నార్త్ ఈస్ట్ (యునైటెడ్) ఎల్లప్పుడూ చాలా ప్రమాదకరమైన ప్రత్యర్థి-వారు గత సంవత్సరం మరియు వారు ఖచ్చితంగా ఈ సంవత్సరం. జువాన్ పెడ్రో బెనాలి అద్భుతమైన పని చేశాడని నేను భావిస్తున్నాను.

"సమానంగా, మాకు మంచి జట్టు ఉందని మాకు తెలుసు, మాకు మంచి ఆటగాళ్ళు ఉన్నారని మాకు తెలుసు మరియు మేము అత్యుత్తమంగా ఉన్నప్పుడు ఈ లీగ్‌లో అత్యుత్తమ జట్లతో కాలితో నిలబడగలమని మాకు తెలుసు. కాబట్టి అది మన దృష్టి, మన ప్రత్యర్థులను చాలా గౌరవించడం కానీ మన లక్షణాలపై దృష్టి పెట్టడం. నిజం చెప్పాలంటే, మనం బహుశా 7-9 పాయింట్లతో కూర్చుని ఉండాలిబీ గత రెండు గేమ్‌లలో మాత్రమే, మాకు 40 కంటే తక్కువ అవకాశాలు ఉన్నాయి, కాబట్టి మేము మరింత వైద్యపరంగా ఉండాలని మాకు తెలుసు, "అన్నారాయన.

చెన్నైలో భారీ వర్షాల కారణంగా, మెరీనా మచాన్‌లు ముందుగానే గౌహతికి వెళ్లవలసి వచ్చింది మరియు ఇంటి నుండి దూరంగా శిక్షణను పునఃప్రారంభించవలసి వచ్చింది. హైల్యాండర్లు తమ గేట్లను ముందుగానే తెరిచినందుకు వారి క్రీడా సమగ్రతకు కోయిల్ కృతజ్ఞతలు తెలిపాడు మరియు ఇంటికి తిరిగి వచ్చిన వారి భద్రతను కూడా కోరుకున్నాడు.

"చెన్నైలో తీవ్రమైన వాతావరణం కారణంగా మేము గత మూడు రోజులుగా శిక్షణ పొందలేకపోయాము. కానీ, మరీ ముఖ్యంగా, ప్రతి ఒక్కరూ సురక్షితంగా మరియు క్షేమంగా ఉన్నారని మేము నిర్ధారించుకోవాలనుకుంటున్నాము, కాబట్టి దానికే ప్రాధాన్యత ఉంది, "కాయ్ల్ చెప్పారు. ప్రెస్సర్ కోసం కోయిల్‌తో కలిసిన లెఫ్ట్ బ్యాక్ అంకిత్ ముఖర్జీ దీనిని ప్రతిధ్వనించారు.

అంతర్జాతీయ విరామ సమయంలో, సిఎఫ్‌సి యొక్క లాల్రిన్లియానా హ్నామ్టే భారతదేశం కోసం అంతర్జాతీయ అరంగేట్రం చేసాడు, అయితే ఫరూఖ్ చౌదరి ఒక గోల్‌తో మడతలోకి తిరిగి వచ్చాడు. కోయిల్ వారి విజయాలను నొక్కిచెప్పారు మరియు వారు నార్త్ ఈస్ట్ యునైటెడ్ మ్యాచ్‌కు ముందు శిక్షణకు తిరిగి వచ్చారని ధృవీకరించారు.

నార్త్‌ఈస్ట్ యునైటెడ్‌తో చెన్నైయిన్ ఢీకొనడం ఐఎస్ఎల్‌లో జట్ల మధ్య జరిగే 23వ సమావేశం. నార్త్ ఈస్ట్ యునైటెడ్ ఈ సీజన్‌లో నాలుగు మ్యాచ్‌లు ఆడింది, చెన్నైయిన్ కంటే ఒకటి ఎక్కువ, ఒక విజయం, ఒక ఓటమి మరియు రెండు డ్రాలతో.

# అంతర్జాతీయ మారథాన్ లో విశాఖ వాసుల ఘనత



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అమెరికాలోని చికాగో నగరంలో ఇటీవల నిర్వహించిన బ్యాంక్ ఆఫ్ అమెరికా చికాగో మారథాన్ లో వైజాగ్ రన్నర్స్ సొసైటీ సభ్యులు సత్తా చాటారు.

ఈ పోటీలో ప్రపంచ దేశాలనుంచి వేలాదిమంది ఔత్సాహికులు పాల్గొన్నారు.

వైజాగ్ రన్నర్స్ సొసైటీ సెక్రెటరీ కె.శ్రీనివాస్, అరవింద్, ప్రియ మాధుర్ , రాజేంద్ర పాల్గొని నిర్ణీత సమయం కన్నా ముందే గమ్యాన్ని చేరుకొని సత్తా చాటారు.

విశాఖ ఖ్యాతిని అంతర్జాతీయంగా నిలపటం తో సొసైటీ ప్రెసిడెంట్ బాలకృష్ణ రాయ్ తో పాటు ఇతర సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ సహచర సభ్యులను అభినందించారు.

వైజాగ్ రన్నర్స్ సొసైటీ ట్రైనింగ్ సెషన్స్ నిర్వహిస్తుందని, నగర వాసులు ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ సభ్యులు తెలిపారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Paderu (P.Ravi Kumar) : 94908 12271 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.